

## అమెరికాలో విలీనమవడం

# అసాధ్యం..

### ట్రంప్ ప్రతిపాదనపై ఘాటుగా స్పందించిన ట్రూడో

డిల్లీ: కెనడాను 51వ రాష్ట్రంగా చేయాలనే డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనపై జస్టిన్ ట్రూడో స్పందించారు. ఈ మేరకు ట్రంప్ సూచనను ట్రూడో ఘాటుగా తిరస్కరించారు. యూఎస్‌లో కెనడా విలీనమయ్యే అవకాశమే లేదని స్పష్టం చేశారు. ఇది అసాధ్యమని ఉద్ఘాటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కెనడా యునైటెడ్ స్టేట్స్‌లో భాగమయ్యే అవకాశమే లేదు. అమెరికా, కెనడా రెండు దేశాల్లోని ప్రజలు, కార్మికులు వాణిజ్యం, సెక్యూరిటీ భాగస్వామ్యం ద్వారా లబ్ధి పొందుతున్నారు' అని ట్రూడో తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

2వ పేజీలో...



## తగలబడుతున్న

# లాస్ ఏంజెల్స్..

### మంటల్లో కాలి బూడిదయిన ధనికుల ఇళ్లు, కార్లు

- కార్చిచ్చులో 'లాస్' ఏంజిల్స్!
- విలాసవంతమైన ఇండ్లు అగ్నికి ఆహుతి
- ఇండ్లు కోల్పోయిన హాలీవుడ్ స్టార్స్
- సంపన్న వర్గాల ప్రాంతంలో ప్రమాదం
- సురక్షిత ప్రాంతాలకు 30 వేల మంది

వాషింగ్టన్ డీసీ: అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ను కార్చిచ్చు చుట్టుముట్టింది. వేలాది విల్లాలు అగ్నికి ఆహుతయ్యాయి. సంపన్న వర్గాలు అధికంగా ఉండే పాలిసాడ్స్ ప్రాంతంలో కార్చిచ్చు చెలరేగింది. దాదాపు మూడు వేల ఎకరాలకు పైగా దగ్ధమైంది. అగ్ని మాపక అధికారులు రెస్క్యూ చేసి 30 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వాహనాలు దగ్ధమయ్యాయి. విలువైన వస్తువులు కాలిపోయాయి. వీధులను పొగమంచుకమ్మేసింది. ప్రజలు రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

2వ పేజీలో...



## రోడ్డు ప్రమాద బాధితులకు

## నగదు రహిత

# చికిత్సలు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు.

2వ పేజీలో...





## సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

### క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ



హైదరాబాద్, జనవరి8 : సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్ యూనివర్సిటీ, స్పోర్ట్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

## రూ.రెండు లక్షల కోట్లకు

## పైగా ప్రాజెక్టులకు

# శ్రీకారం

### వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

విశాఖపట్నం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 08: ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం విశాఖ పర్యటనలో భాగంగా అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ను మరో ఎత్తుకు చేర్చుతూ రూ.రెండు లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.. విశాఖ సభలో వర్చువల్‌గా వీటిని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఇందులో అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఏర్పాటుచేసే గ్రీన్ హైడ్రోజన్ హబ్ విలువే రూ.1.85లక్షల కోట్లు. రహదారులు, రైల్వే పనుల అంచనా రూ.19.5 వేల కోట్లు. వీటితోపాటు మరో 10కి పైగా ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేసారు. అలాగే.. కొత్తగా నిర్మించిన, విస్తరించిన ఆరు రహదారులు, రైల్వే లైన్లు జాతికి అంకితం చేసారు. ప్రధాని మోదీ విశాఖ సభా వేదికగా 12కు పైగా ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ఆరుకు పైగా రహదారులను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పనుల విలువ దాదాపు రూ. రెండు లక్షల కోట్ల పైమాటే.



## ఆ యూనివర్సిటీకి

## కళంకం తేవడం

# నాకు ఇష్టం లేదు

### తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్

చెన్నై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : అన్నా యూనివర్సిటీలో విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిన ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీ వేదికగా స్పందించారు. ఈ అంశాన్ని అడ్డంపెట్టుకుని కొందరు సభ్యు లు మాటిమాటికి అన్నా యూని వర్సిటీ పేరు ప్రస్తావించడాన్ని ఆయన తప్పుపట్టారు. యూని వర్సిటీలో విద్యార్థినిపై జరిగిన దారుణం ఎవరికీ ఆమోదయో గ్యం కాదని, అది దారుణమని వ్యాఖ్యానించారు. 'సభలో చాలామంది సభ్యులు ఒక యూనివర్సిటీ పేరును ప్రస్తావిస్తూ మాట్లాడుతున్నారు. కానీ నేను ఆ యూనివర్సిటీ పేరును ప్రస్తావించదల్చుకో లేదు. నేను ఆ పేరుకు కళంకం తేవాలనుకోవడం లే

2వ పేజీలో...

లక్నో, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: మహా కుంభ మేళా 2025 హిందువులు దీనిని ఎంతో ఘనంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ సంవత్సరం 2025లో కుంభమేళా జనవరి 13వ తేది నుంచి ఫిబ్రవరి 26వ తేదివరకు అలహాబాద్ (ప్రయాగ)లో జరగనుంది. అయితే అసలు ఈ కుంభ మేళాను ఎందుకు నిర్వహిస్తారు అమృతాన్ని గెలుచుకునేందుకు దేవతలు, అసురల సముద్ర మథనం చేస్తారు. ఆ సమయంలో ప్రయాగ్ రాజ్, హరిద్వార్, నాసిక్, ఉజ్జయిని నదులపై అమరత్వాన్ని ఇచ్చే అమృతం పడిందని చెప్తారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, నక్షత్రాల స్థానం ప్రకారం.. కుంభ మేళా సమయంలో ఆ పవిత్ర నదుల నీరు అమృతంగా మారుతుందని భక్తులు భావిస్తారు.




2వ పేజీలో...

## మహాకుంభమేళకు

## అంతా

# సిద్ధం

2వ పేజీలో...

ఇస్తుంది. అలాగే రాశుల్లో కూడా కుంభ రాశి ఉంటుంది. ఈ రాశిలోనే కుంభ మేళాను నిర్వహిస్తారు. మేళా అంటే జన సమూహం, కూటమి, జాతరను సూచిస్తుంది. పవిత్ర నదుల దగ్గర ఇలా కూటమిగా రావడాన్నే కుంభ మేళాగా పిలుస్తున్నారు. సాధారణంగా కుంభ మేళా అనేది ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. అర్ధ కుంభ మేళా అనేది ప్రతి ఆరు సంవత్సరాలకు చేస్తారు. హరిద్వార్, ప్రయాగలలో ఈ అర్ధ కుంభ మేళా జరుగుతుంది. పూర్ణ కుంభ మేళా అనేది ప్రతి పన్నెండు సంవత్సరాలకు చేస్తారు. ప్రయాగ, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్లలో ఈ పూర్ణ కుంభ మేళా జరగుతుంది. ఇలాంటి పూర్ణ కుంభ మేళాలు పన్నెండు పూర్తి అయిన తర్వాత అంటే నూట నలభై నాలుగు సంవత్సరాలకు ఓసారి మహా కుంభ మేళా జరుగుతుంది. ఇది అలహాబాద్లో నిర్వహిస్తారు. ఇప్పుడు జరిగేది మహా కుంభ మేళానే. దీనిని అలహాబాద్గా చెప్తోన్న ప్రయాగ్లో నిర్వహిస్తున్నారు. సూర్యుడు,

ప్రపంచ రికార్డును నెలకొల్పింది. ఈ ఏడాది సుమారు 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్ రాజ్కు వస్తారని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తుంది. దానికి సంబంధించిన అంశాలపై దృష్టి సారిస్తుంది. భక్తులకు అసౌకర్యం కలగకుండా.. వసతులు కల్పించడం వంటి పనుల్లో నిమగ్నమైంది. మహా కుంభ మేళాను ఆధ్యాత్మిక మేల్కొల్పుగా చూస్తారు. ఇది మతసామర్యాన్ని పెంచే వేడుకగా చెప్తారు. ఈ కుంభ మేళా సమయాల్లో పవిత్ర నదుల్లో స్నానం చేస్తారు. తమ పాపాలను కడిగి.. ఆధ్యాత్మికంగా వృద్ధి చెందుతారని భావిస్తారు. ఈ కుంభ మేళాల్లో సాధువులు, ఋషులు, ఆధ్యాత్మిక నాయకులు కూడా హాజరవుతారు. సాంస్కృతిక గొప్పతనానికి ప్రతీకగా ఈ కుంభ మేళా ప్రతిబింబిస్తుంది. ఈ మేళాలో నాగ సాధువులు నగ్నంగా.. సన్యాసులు బూడిద రాసుకుని కనిపిస్తారు. వివిధ ప్రాంతాలు, కులాలు, మతాల ప్రజల మధ్య సాంస్కృతిక మార్పిడిని ఇది సులభం చేస్తుంది.

# అమెరికాలో విలీనమవడం అసాధ్యం..

**మొదటిపేజీ తరువాయి...**

కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ట్రంప్.. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటిరోజే కెనడా, మెక్సికో, చైనా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాలోకి అక్రమ వలసలు, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ నివారణకు ఇవి సహాయపడతాయని ఆయన చెప్పారు. మెక్సికో, కెనడాల నుంచి వచ్చే ప్రతి వస్తువుపై 25 శాతం సుంకం విధించే ఉత్తర్వులపై జనవరి 20 సంతకం చేస్తానని ట్రంప్ చెప్పారు. ఫెంటానిల్ స్మగ్లింగ్‌ను చైనా అరికట్టే వరకు ఆ దేశం నుంచి వచ్చే వస్తువులపై అదనంగా 10 శాతం సుంకం విధించాలనుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన తర్వాత ట్రంప్‌తో కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయ్యారు. ఈ భేటీ సందర్భంగా ట్రూడోకు ట్రంప్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాలను సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదంటే సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని సూచించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇక ఇంతలో కెనడా పధాని ట్రూడో రాజీనామా చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆయన ప్రకటన తర్వాత ట్రంప్‌మరోసారి కెనడాను51వరాష్ట్రంగా చేయాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించారు. అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండటం కెనడాలో చాలా మంది ప్రజలకు ఇష్టమేనని వ్యాఖ్యానించారు. కెనడాకు అధికంగా రాయితీలు ఇచ్చి తమ దేశం ఎక్కువ కాలం నష్టపోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ విషయం కెనడా ప్రధాని ట్రూడోకు తెలుసు కాబట్టే రాజీనామా చేశారని వ్యాఖ్యానించారు. అమెరికాలో విలీనమైతే దిగుమతి సుంకాలు ఉండవని, పన్నులు తగ్గుతాయన్నారు. అంతేకాకుండా రష్యా, చైనాలకు చెందిన నౌకల నుంచి ఎలాంటి ముప్పు ఉండదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ ప్రతిపాదనపై ట్రూడో పై విధంగా స్పందించారు.

# రూ.రెండు లక్షల కోట్లకు పైగా ప్రాజెక్టులకు శ్రీకారం




**మొదటిపేజీ తరువాయి...**



అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడకలో ఎన్‌టీపీసీ రూ.1.85 లక్షల కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. 57 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ప్రాజెక్టును 1,600 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన, కృష్ణపట్నానికి సంబంధించిన ఇండస్ట్రియల్ నోడ్, విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన.,ఆదోని పట్టణం నుంచి ఎన్‌హెచ్-167ను కలుపుతూ బైపాస్ రహదారి, కొండమోరు నుంచి పేరేచర్ల రహదారి విస్తరణ, సంగమేశ్వరం నుంచి ఆత్మకూరు వరకు రహదారి విస్తరణ, వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఎన్‌హెచ్-440 నాలుగు లేన్లకు విస్తరణ,ఎన్‌హెచ్-516 నుంచి పాడేరు బైపాస్ రహదారి నిర్మాణం,గుంటూరు నుంచి బీబీ నగర్ వరకు రైల్వే లైన్ డబ్లింగ్,మహబూబ్ నగర్ నుంచి కర్నూల్ మీదుగా డోన్ రైల్వే లైన్ డబ్లింగ్,గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ డబ్లింగ్, రూ.19,500 కోట్ల విలువైన రహదారులు, రైల్వే ప్రాజెక్టులు.. ఇంకా ఇతర ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆయన రాష్ట్రాని రావడం ఇదే మొదటిసారి. ప్రధాని వెంట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 1.5 లక్షల మందిని సమీకరించారు. సభ వేదికపై మోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, చంద్రబాబు, పవన్‌కల్యాణ్, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, సత్యకుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి, విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యుడు సుందరపు విజయకుమార్ ఉన్నారు. ప్రధానికి కుడి వైపున గవర్నర్, ఎడమ వైపున ముఖ్యమంత్రికి సీట్లు కేటాయించారు. పవన్‌కల్యాణ్, చంద్రబాబు ప్రసంగించిన తరువాత ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల శిలాఫలకాలు ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. ప్రధాని ప్రసంగాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అనువదించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

**మొదటిపేజీ తరువాయి...**

పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళ్లు, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఇక్కడి ఫైర్ అలర్ట్ లెవల్స్‌ను పెంచారు. దాదాపు 62,000 మంది ప్రజలు కొన్ని గంటలుగా విద్యుత్తు లేక ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ మంటలను ఆర్పడానికి విమానాలు, హెలికాప్టర్లు, బుల్డోజర్లను అధికారులు రప్పించారు. ఇళ్లు కోల్పోయిన హాలీవుడ్ స్టార్స్: హాలీవుడ్ స్టార్లు టామ్ హాంక్స్,

రీస్ విథర్స్పూన్, స్పెన్సర్ ప్రాట్, హెడీ మోంటాగ్ వంటి నటుల ఇళ్లు అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తోంది. మరికొందరి ఇళ్లు కూడా అగ్నికీలలకు సమీపంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

# ఎన్‌డిఏను నమ్మి ప్రజలు పట్టం కట్టారు



**బలమైన భారత్ నిర్మాణమే మోడీ లక్ష్యం**
**మోడీ కారణంగా 2లక్షల కోట్ల అభివృద్ధి పనులు**
**విశాఖ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

విశాఖపట్నం, యదార్థవాది ప్రతినిధి, జనవరి8 : ఏపీ ప్రజలు ఎన్‌డీఏను నమ్మారని అందుకే పట్టం కట్టారంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రైల్వే జోన్‌తో పాటూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ విశాఖకు విచ్చేశారు. ఆయనకు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ ధైర్య సాహసాలతో నింపితే అది పటిష్ట భారత్‌గా మారుతుందని, సదాశయంతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిస్తే.. అది స్వచ్ఛ భారత్ అవుతుందని తెలిపారు. సదుద్దేశం, సదాశయం ఉంటే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. ప్రజలు ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని నమ్మారని, అందుకే అండగా నిలబడ్డారని చెప్పారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని మోదీ ఆశయమన్నారు. బలమైన భారత్ కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని కృషి చేస్తున్నారని కొనియాడారు. మోదీ రాకతో ఏపీకి రూ.2.1 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, అలాగే 7.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయని చెప్పారు. ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు మోదీ అంటూ కొనియాడారు. గత ఐదేళ్లలో అవినీతి, అరాచక పాలనతో ఏపీలో అంధకారం నెలకొందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దార్శనికులంటూ పవన్ కళ్యాణ్ కొనియాడారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు

**డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఇక పరుగులు**
**గత ఐదేళ్ల పాలనలో ఎపిలో విధ్వంసం**
**రైల్వేజోన్ సహా అనేక పరిశ్రమలకు శ్రీకారం**
**ముంబై తరహాలో ఆర్థిక నగరంగా విశాఖ అభివృద్ధి**
**ప్రపంచం మెచ్చే నాయకుడు ప్రధాని మోడీ**
**ఇద్దరం కలసి ఎపి అభివృద్ధికి కృషి చేస్తాం**
**విశాఖ బహిరంగ సభలో సిఎంచంద్రబాబు**

విశాఖపట్నం, యదార్థవాది ప్రతినిధి, జనవరి8 : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెద్ద అడుగు పడిందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఎపిలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. అయితే గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎపి ఎంతగానో నష్టపోయిందన్నారు. ప్రజలు ఆశీర్వదిస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. విశాఖలో ప్రధాని సమక్షంలో అనేక కార్యక్రమాలకు శంకుస్థావన జరిగిన సందర్భంగా జరిగిన సభలో సిఎంచంద్రబాబు మాట్లాడారు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోదీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోదీ ప్రధానిగా ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోదీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం' అని చంద్రబాబు వివరించారు. 'మోదీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోదీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోదీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు' అని చంద్రబాబు కొనియాడారు. అంతకుముందు ప్రధాని మోడీకి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన రోడ్ షో అదిరిపోయిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. నగరంలో ఏర్పాటు చేసిన సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ఎక్కడ లేని ఉత్సాహం వస్తోందని చంద్రబాబు తెలిపారు. విశాఖ సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున నమస్కారాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. సభకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కడికెళ్లినా ప్రధాన మంత్రిపై ప్రజలు నమ్మకం చూపిస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ ప్రజలకు మోదీపై నమ్మకం, విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి చేతులమీదుగా రూ.2,08,545 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇలాంటి సంఘటన తన జీవితంలో, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..' విశాఖ రైల్వేజోన్ కల సాకారమైంది. రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశాం. ఏడు రైల్వే ప్రాజెక్టులకు సైతం శంకుస్థాపనలు చేసుకున్నాం. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు వస్తోంది. పూడిమడక దగ్గర ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు శంకుస్థాపన చేసుకున్నాం. ఏపీ చరిత్రలోనే ఇది నిలిచిపోయే రోజు. భవిష్యత్‌లోనూ మా కూటమి కొనసాగుతుంది. ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీఏనే. మేమంతా మోదీతోనే ఉంటాం.

## ఆ యూనివర్సిటీకి కళంకం తేవడం నాకు ఇష్టం లేదు

**మొదటిపేజీ తరువాయి...**

ఎందుకంటే ఈ సభలో ఉన్నవారిలో చాలామందిని తయారు చేసింది ఆయనే. ఆ భావోద్వేగంతో నేను ఆ పేరును పక్కన పెడుతున్నా. చెన్నైలో విద్యార్థినిపై జరిగిన ఘటనను ఎవరూ ఆమోదించరు. విద్యార్థినిపై లైంగిక దాడి కరమైన చర్య' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. 'సభలోని సభ్యులంతా లైంగిక దాడి ఘటనపై మాట్లాడారు. ఒక్కరు తప్ప మిగతా అందరూ నిజమైన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని చెడుగా చూపించడమే ఆ ఒక్క సభ్యుడి పని. కానీ నేను ఒక్కటే చెబుతున్నా. మా ప్రభుత్వం బాధితురాలికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటుంది. నేరం జరిగిన తర్వాత నిందితుడిని అరెస్ట్ చేయకపోయినా, అతడిని కాపాడే ప్రయత్నాలు జరిగినా ప్రభుత్వాన్ని నిందించవచ్చు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసినా, వేగంగా విచారణ చేయిస్తున్నా ప్రభుత్వాన్ని నిందించడమనేది రాజకీయ ప్రయోజనాల కోసమే' అని స్టాలిన్ ఆరోపించారు. అన్నా యూనివర్సిటీలో ఇటీవల 19 ఏళ్ల విద్యార్థినిపై గణశేఖరన్ అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు క్యాంపస్ భవనం వెనుకాల తన స్నేహితుడితో మాట్లాడుతుండగా నిందితుడు చూశాడు. ఆమె స్నేహితుడిని బెదిరించి వెళ్లగొట్టి ఆమెపై లైంగిక దాడి చేశాడు. ఘటనపై విద్యార్థిని తన స్నేహితునితో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటికి వచ్చింది. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు. దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది. భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది. ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది. మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది. అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు. 2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి. 17వ లోక్‌సభలో, పార్లమెంటులో ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో 9 బిల్లులపై ఎవర్నీ సంప్రదించలేదు.. ఒక వేళ ఏదైనా చర్చ సాగినా అది అసంపూర్తిగానే మిగిలింది. ఇలా, ఏకపక్షంగా బిల్లులు ఆమోదించిన ఘనత మోడీకి దక్కిందని విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా దుమ్మెత్తి పోశాయి. అయినా, పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఈ ఏడాది జరిగే లోక్ సభ సమావేశాల్లో అయినా సక్రమంగా జరుగుతుందోమో చూడాలి. ఇక, సురక్షితమైన ప్రజా మౌలిక సదుపాయాలపై కూడా విమర్శలు లేకపోలేదు. 2017-2022 మధ్య 244 రైలు ప్రమాదాలు జరిగాయి. మోర్బిలో వేలాడే వంతెన కూలిపోవడంతో 135 మంది మరణించారు. ఉత్తరకాశీ టన్నెల్‌లోకి ప్రవేశించిన తర్వాత 41 మంది కార్మికులు 17 రోజుల పాటు చిక్కుకుపోయారు. దీనికి తోడు.. దేశంలో సురక్షితమైన ఇంటర్నెట్ లోపం కారణంగా.. 2024 మొదటి తొమ్మిది నెలల్లో "డిజిటల్ అరెస్టులకు" సంబంధించిన మోసాలు రూ.1616 కోట్ల విలువైన నష్టాలను చూశాయి. ఏడాది క్రితం చట్టం ఆమోదించబడినప్పటికీ డిజిటల్ డేటా రక్షణ నియమాలు నోటిపై చేయలేదు. ఇవన్నీ మోదీ ప్రభుత్వంపై కేవలం విమర్శలు మాత్రమే కాదు. ఇది మోదీ ప్రభుత్వం ఎదుర్కుంటున్న సవాళ్లు కూడా. మూడో టర్మ్‌లో ఆరు మాసాలు దాటిపోయిన కేంద్ర ఎన్డీయే ప్రభుత్వం, వీటన్నింటిపై ఇప్పుడు ధ్యాస పెట్టాల్సి ఉంది. మరి, ఈ కొత్త సంవత్సరంలో మోదీ ఈ సమస్యలను పరిష్కరిస్తారో లేదో చూడాలి.




మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: బీజేపీకి మహిళలంటే కనీస గౌరవం లేదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో విమర్శించారు. ఢిల్లీలోని కల్కాజీలో రోడ్ల గురించి చెబ్తూ ప్రియాంకా గాంధీని అవమానించేలా మాట్లాడిన బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరి చేసిన అంసదర్భ వ్యాఖ్యలను ఆయన ఖండించారు. దేశం కోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసింది. ఒక్కసారి చరిత్రలోకి వెళ్లి చూడండి. వారి గొప్పతనం ఏంటో మీకు తెలుస్తుంది. అలాంటి కుటుంబానికి చెందిన వ్యక్తుల గురించి సంస్కరహీనంగా మాట్లాడం ఎంత వరకు సమంజసమో బీజేపీ నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. రికార్డు మెజారిటీతో ప్రజలు ఎన్నుకున్న ఓ మహిళా ఎంపీపై అభ్యంతకర వ్యాఖ్యలు చేయడమంటే.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. భారతీయ సమాజంలో మహిళలకు గొప్ప స్థానముంది. భారతీయ సంస్కృతిని పరిరక్షించేది తామే అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ నాయకులు బిధూరి చేసిన వ్యాఖ్యలకు ఏం సమాధానం చెబుతారు అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు తీరు మార్చుకోవాలని... మీడియాలో ప్రచారం, సంచలనాల కోసం గాంధీ కుటుంబంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దంటూ హితవు పలికారు.
ఒక మహిళను గౌరవించలేని బిధూరికి టిక్కెట్ ఎందుకిచ్చారో బీజేపీ అగ్రనేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావడం దర్శనీయం

### ఆర్జి 3జిఎం నరేంద్ర సుధాకర్

కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: అన్నది. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు ముందుకు రావడం హర్షనీయమని సిగ్నేని సంస్థ ఆర్జీ3 జీఎం సుధాకర్ రావు కొనియాడారు. సెంటినరీ కాలనీలోని పన్నూరు సాయిరాం గార్డెన్ లో బుధవారం విశ్రాంత సింగరేణియుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ 3 జీఎం నరేంద్ర సుధాకర్ హాజరయ్యారు విశ్రాంత ఉద్యోగులు ఒక కమిటీగా ఏర్పడి సమాజ సేవకు ఉపయోగపడేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిఎం సుధాకర్ రావును,సంఘం గౌరవ అధ్యక్షులు సురభి వెంకటేష్ ప్రసాదరావును ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గౌతమ్ శంకరయ్య రాజ సమ్మయ్య వేగోళపు మల్లయ్య చల్కల జవహర్ తోట మొండయ్య నూనె రాజేశం పట్నం సత్యనారాయణ, పాముల శేషగిరి, ఆదిగొప్పుల రాంచెందేర్,కొండ సమ్మన్న,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథని డివిజన్ స్థాయి శ్రీపాదక క్రికెట్ పోటీలు

కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: రామగిరి మండలం సెటినరీ కాలనీ సింగరేణి రాణీ రుద్రమ స్టేడియంలో ఈనెల 10న ఉదయం 10 గంటలకు మంథని డివిజన్ స్థాయి శ్రీపాదకప్ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్లు అంజి మాదాసు శ్రీను గాజు రఘుపతి చందు దాసరి శివ సందీప్ మోత్కూరి అవినాష్ రొడ్డ నరేందర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు హాజరుకానున్నారు. దీని గన్ను ఫీజు ?1000 ఒకటి సభ్యుడు మరో జటలో ఆడకూడదని జట్టు సభ్యుల తుది జాబితా 14 మంది పేర్లు అందజేయవలెనని పేర్కొన్నారు. ప్రతి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విజేత జట్టుకు 30 వేల రూపాయలు రన్నర్ జట్టుకు 15 వేల రూపాయలు అందజేయబడును. కావున ఆసక్తి కల క్రీడాకారులు 95813 18029, 9949427298 నంబర్లకు కాల్ చేయాలని కోరారు.






కమాన్‌పూర్ఇ యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: హైదరాబాదులో ఫిబ్రవరి 7 న జరిగే లక్ష డప్పులమహా కళ ను విజయవంతం చేయాలని కమాన్ పూర్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కుక్క రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన జూలపల్లి ఎంఆర్పిఎస్ కమిటీని ప్రకటించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వెంకటి,ఇరుగురాల మధునయ్య ,ప్రధాన కార్యదర్శి రెణిగుంట్ల శంకర్, సహాయ కార్యదర్శి ఇరుగురాల నారాయణ, ప్రచార కార్యదర్శి ఇరుగురాల సుధాకర్, కోశాధికారి ఇరుగురాల రాజు తోపాటు కార్యవర్గ సభ్యులు ఇరుగురాల ఓదెలు, ఇరుగురాల రాయపోషం, ఇరుగురాల మారుతి ,ఇరుగు రాళ్ల చంద్రయ్య ,వెయ్యి గొంతులు లక్షడప్పులు పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు,పులిపాక బానయ్య ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కుక్క రవిఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి గొట్టి నరసయ్య బూడిది అనిల్ ఆధ్వర్యంలో కమిటీ వెయ్యటం జరిగింది.

# ఆడపిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలి

### -ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**నిర్మల్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 08,** ముధోల్ ఆడపిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. దీంతో ప్రభుత్వం ద్వారా మంజూరైన 37 షాది ముబారక్, కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆడపిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు 1300 చెక్కులను అర్హులైన వారికి అందజేశానని అన్నారు. ముధోల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా సీ ఎం రిలీ ఫ్ ఫండ్ కింద మంజూ రైన రూ.5లక్షల 28 వేల 500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ లక్ష్మి నర్సా గౌడ్, మండల అధ్యక్షులు కోరి పోతన్న,మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్, దేవన్న, నాయకులు తాటీవార్ రమేష్ ,ధర్మ పూరీ శ్రీనివాస్, సతీష్ రెడ్డి, బాలు,గడ్డం అనిల్, కసారం శ్రీకాంత్,మాజీ సర్పంచ్ లు రవి కిరణ్ గౌడ్, దత్తు,రాం చందర్, నిమ్మ పోతన్న,విజేష్,ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది,నాయకులు లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు...

## బ్రహ్మాణ్ గావ్ ఎత్తి పోతల పరిశీలించిన ఎమ్మెల్యే

### -గత పాలకుల నిర్లక్ష్యంతో కోట్ల నిధులు వృధా అయ్యాయి

### -కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించినందుకు ధన్యవాదాలు

నిర్మల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: 6 వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా అప్పటి ప్రభుత్వం 80 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి బ్రహ్మణ్ గావ్ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పటికీ, ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఎత్తిపోతల లిఫ్టింగ్ పరికరాలు దొంగతనానికి గురవ్వడం రైతంగానికి చుక్క నీరు అందలేదు. ఈ విషయాన్ని అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ శాసనసభ దృష్టికి తీసుకు రావడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. యుద్ధప్రాతిపాదికన ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో అందులో భాగంగానే ఎమ్మెల్యే రైతులతో కలిసి ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. లిఫ్ట్ ప్రాంతంలో ఎలక్ట్రానిక్ పరికరాలు, పంపింగ్ పనులకు సంబంధించిన పరికరాలు దొంగతనానికి గురయ్యాయి. ఈ సందర్భంగా ఏమేమీ సౌకర్యాలు కావాలో రైతులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యను శాసనసభ దృష్టికి తీసుకురావడంతో ప్రభుత్వం తక్షణ సహాయంగా 6 కోట్ల రూపాయల నిధులు ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గన్నోరా, రువ్వి, రువ్వి తండా, బ్రహ్మణ్ గావ్, కిర్గుల్ కె, కిర్గుల్ బి గ్రామాల్లో 6000 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నర్సా గౌడ్, సుదర్శన్, సతీష్ రెడ్డి, తాటివార్ రమేష్, మాజీ ఎంపిటిసిలు దేవోజీ భూమేష్, లక్ష్మి నారాయణ, కిష్టారెడ్డి, రాజు, బాలాజీ, శేఖర్ సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఉద్యమం



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీ ఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా దండోరా ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ఎస్సీ, ఉప కులాలకు కొండత అండగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా ధర్మాసనం ఇచ్చిన తీర్పు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ తొందరగా నివేదిక అందజేసి ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందులో జాప్యం జరగకుండా ముందుకు సాగాలని ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బి, జె, పి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్న కంభంపాటి



నర్సంపేటఇ యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ దుండగులు చేసినటువంటి దాడిని ఖండిస్తున్నట్లు నర్సంపేట కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కంభపాటి పుల్లారావు తెలిపారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అనుకుంటూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూన్నాడని విమర్శించ్చాడు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రజాస్వామ్య విలువలు తెలియక ఈ రకమైన దాడులు చేయడం ప్రజాస్వామ్య నిరంకుశత్వానికి పరాకాష్టగా అభివర్ణించాడు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మానవ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తారని అన్నారు. విలువలు లేని రాజకీయాలు,పనులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చేయరని వివరిస్తూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తలుసుకుంటే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు,కార్యకర్త రోడ్డుమీద తిరుగలేరని, తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు చేయలేరని అన్నారు. బి, జె, పి పార్టీ నాయకులు, కార్యకర్తలు విలువలు, పద్ధతులతో కూడినటువంటి రాజకీయలు చేస్తారని అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్త శివాజీ లాగా దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్నటువంటి పిరికిపంద చర్యలకు భారతీయ జనతా పార్టీ నాయకులు,బెదరకుండా రాబోయేటువంటి రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తు ఎగురుతుందని వివరించారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలో విద్యా భారతి విద్యార్థుల ప్రతిభ




తాండూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: తాండూరు మండలం విద్యా భారతి ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు .ఈనెల 5వ తారీఖున సోమగూడెంలో జరిగిన 5వ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫు ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యా భారతి విద్యార్థులైన శివ చరణ్ చారి స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, సాయి వదన్ కటాస్ విభాగంలో బ్రాంజ్ మెడల్, ద్వారకవర్మ స్పారింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్, రణదీప్ సింగ్ స్పారింగ్ విభాగంలో బ్రాంజ్ మెడల్, మోక్షిత్ స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్, నందిత స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ మరియు హైందవి స్పారింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారని టైక్వాండో సెక్రెటరీ, కరాటే మాస్టర్ బోగే రాజేష్ తెలిపారు. వీరిని టైక్వాండో ప్రెసిడెంట్ సిద్ధమల్ల చిరంజీవి, పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్ , ప్రిన్సిపాల్ సరోజిని తో పాటు, పిఈటిలు, ఉపాధ్యాయులు అభినందించారు.



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. ఆటో డ్రైవర్ లు మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం కూడ రాంగ్ రూట్ లో వెళ్లవద్దని తెలిపారు. ఓవర్ లోడ్ తో ప్రయాణం చేయవద్దని, రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలని, అతివేగం ప్రమాదకరమని చెప్పారు. ప్రతి ఆటోకు నంబర్ ప్లేట్ కచ్చితంగా వుండాలని, మైనర్ లకు తమ వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్ లు పాల్గొన్నారు..

# ఘనంగా ప్రపంచ టైపింగ్ దినోత్సవం

## కొండ శ్రీనివాసరావును సన్మానించిన పలువురు పాత్రికేయులు



సూర్యాపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : ప్రపంచ టైపింగ్ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని రూప టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపల్, సహచర జర్నలిస్ట్ కొండా శ్రీనివాసరావును సన్మానించారు. బుధవారం స్థానిక రూప టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ఆవరణలో పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ శ్రీనివాస్ తన వృత్తి తో పాటు జర్నలిజంలో కూడా తర్వాత సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. టైప్ రైటింగ్ నిర్వహణలోగత 28 సంవత్సరాలుగా టైప్ రైటింగ్ వృత్తిని కొనసాగిస్తూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు టైప్ రైటింగ్ నేర్పి వారి జీవితానికి బాసటగా నిలిచారని అన్నారు. కొండా శ్రీనివాసరావు తన వృత్తిపరంగానే గాక జర్నలిస్టుగా వారి సేవలను అందిస్తున్నారని తెలిపారు. అనంతరం కొండా శ్రీనివాసరావును వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ తరపున ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశానుసారం వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు చింతా వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఐపిసి గుడు గుంట్ల విద్యాసాగర్ మాట్లాడుతూ టైప్ రైటింగ్ విశిష్టత, ప్రాముఖ్యత గురించి వివరించారు. గత 28 సంవత్సరాలుగా టైప్ రైటింగ్ వృత్తిని కొనసాగిస్తూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు టైప్ రైటింగ్ నేర్పి వారి జీవితానికి బాసటగా నిలిచారని అన్నారు. కొండా శ్రీనివాసరావు తన వృత్తిపరంగానే గాక జర్నలిస్టుగా వారి సేవలను అందిస్తున్నారని తెలిపారు. చిన్న పెద్ద అనే తారాతమ్యం లేకుండా టైప్ రైటింగ్ నేర్చుకోవడం వలన తెలుగు, ఇంగ్లీష్ భాష పై పటిష్టత, లెటర్ రైటింగ్ పై పూర్తి అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బచ్చు పురుషోత్తం, కొండ్ల కృష్ణయ్య, దుర్గం బాలు, శంకర్, వాసవి క్లబ్ సీనియర్ గౌరవ అధ్యక్షులు కందిబండ సూరయ్య, సిటిజన్ క్లబ్ కార్యదర్శి గుండా అశోక్, ఈగ రామ్మూర్తి, నావిల్ పూరి నరేందర్ రూపా టైప్ రైటింగ్ విద్యార్థిని విద్యార్థులు రజియా, మౌనిక, మారుపేది మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# జీవజాతి మనుగడకు వన్యప్రాణులే



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : ధర్పల్లి మండలం చల్లగర్గ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో అటవిశాఖ అధికారులు వన్యప్రాణి సంరక్షణపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాథోడ్ తుకారం హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వన్యప్రాణి సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వన్యప్రాణులకు ఇబ్బంది కలగకుండా సంరక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వినయ్, ఖదీర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ స్టాఫ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దున్న ఈనాల సాయికుమార్ బైక మెకానిక్ షాప్ దగ్గరికి వచ్చి చూడగానే షాప్ లో గల రెండు టూ వీలర్ పల్సర్ బైక్ లు ను దొంగతనానికి గురి అయిందని బైక్ మెకానిక్ లో పనిచేసే సాయికుమార్ ఇచ్చిన పిటీషన్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ షరీప్ తెలిపారు.

శాఖ కార్యాలయానికి వచ్చిన పలువురు వాహన చోదకులకు భద్రత వారోత్సవాల శుభాకాంక్షలు తెలిపిన జిల్లా రవాణా శాఖ అధికారి కొండలరావు.. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని డబ్ల్యూహెచ్వో ద్వారా తెలుసుకొని కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఆ మరణాలను నివారించేందుకు రోడ్డు భద్రత వారోత్సవాలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రంలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోగా 6 లక్షల మంది వికలాంగులుగా మిగిలారని వీరంతా 35 సంవత్సరాల యువకులేనని, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని నడపవద్దని ఎక్కువగా ప్రమాదాలు అతివేగంతోనే జరుగుతాయని మద్యం సేవించి డ్రైవర్లు స్టీరింగ్ ముట్టుకోవద్దని, చరవాలిలో మాట్లాడుతూ వాహనాలను నడపవద్దని, రోడ్ సిగ్నల్స్ ను ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల
నివారణకు కృషి చేయాలన్నారు. మరి ముఖ్యంగా పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల కొని తెచ్చుకోవద్దని, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా కొండల్ రావు తెలిపారు. అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ మాట్లాడుతూ ముఖ్యంగా వాహన చోదకులు ఓపిక ఉండాలని వేగం కన్నా ప్రాణం మిన్న అనే సామెతను గుర్తుంచుకోవాలని, వాహనాలు నడిపే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అరిగిన టైర్లతో వాహనాన్ని నడిపితే రోడ్డు ప్రయాణంలో పగిలే ప్రమాదం ఉందని, దాంతో పెను ప్రమాదాలు చోటు చేసుకుంటాయని, ముందుగా వాహనం ఎక్కి స్టీరింగ్ పట్టుకున్న వెంటనే సెంటర్ మిర్రర్ ను సరి చేసుకుంటే సైడ్ మిర్రర్స్ పై కాన్సన్ట్రేషన్ పెట్టకుండా వెనుక నుంచి వచ్చే వాహనాలు అన్ని కనిపిస్తాయని, అలాగే వాహనాలకు సంబంధించి లోబీం ఐబీమ్ ను సమయానుకూలంగా వేసుకోవాలని లాంగ్ డ్రైవ్ చేసినప్పుడు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలన్నారు. నిద్ర మత్తులో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లో డ్రైవింగ్ చేయవద్దని నిద్రమత్తు పెను ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. వాహనాలకు సంబంధించిన ప్రతి నక్కలు పత్రి తప్పకుండా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, నేహా, రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కానిస్టేబుల్ రవీందర్, జయలక్ష్మి, హెూంగార్డ్స్, అష్రాఫ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల ముక్కోటి ఏకాదశి ఆహ్వాన పత్రిక

దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను బుధవారం నాడు దుబ్బాకలో ప్రసిద్ధి చెందిన శ్రీ బాలాజీ దేవాలయం (మరో చిన్న తిరుపతి) కమిటీ వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయం సేవలు అమోఘం అని కొనియాడారు. మా సేవలను గుర్తుంచి భద్రాచల ఆహ్వానం అందడం మా అదృష్టం అని దేవాలయం కమిటీ వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, వైస్ చైర్మన్ చింత నాగేందర్, ప్రధాన కార్యదర్శి చింత రాజు, ప్రధానర్చకులు ఆచ్చి లక్ష్మీనర్సింహా ఆచార్య పాల్గొన్నారు.



# పేద ఆర్యవైశ్యునికి నిత్యవసర సరుకులు పంపిణీ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : వయోభారం తో పాటు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పెద ఆర్య వైశ్యుడు రాజయ్య కు వాసవి క్లబ్ అధ్యక్షులు మంచాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ వృత్తిరీత్యా అమెరికాలో నివాసం ఉంటున్న హైదరాబాద్ కు చెందిన వజ్జల తేజ పుట్టినరోజు సందర్భంగా తండ్రి స్వయంప్రకాష్, తల్లి అమర జ్యోతి సహకారంతో నిత్యవసర సరుకులు అందజేసినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలను అట్టహాసంగా జరుపుకోకుండా పేద ప్రజలకు సహకారం అందిస్తూ తోడ్పాటు అందించాలన్నారు. ఆర్థికంగా స్థిరపడ్డ వారు, తమ వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, వాసవి క్లబ్ ద్వారా పేద ఆర్యవైశ్యులను గుర్తించి వార్కి దాతల సహకారం తో ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 104 ఏ క్యాబినెట్ సెక్రెటరీ బిక్కుమల్ల కృష్ణ,క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శబరి, డిస్టిక్ ఇంచార్జ్ బిక్కు మల్ల నాగేశ్వరరావు, జెసి చల్లా లక్ష్మయ్య, వాసవి క్లబ్ సెక్రటరీ ఓరుగంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి మహోత్సవనికి ఆహ్వానం




మిర్యాలగూడ, యదార్థవాది, జనవరి 8 : మిర్యాలగూడ పట్టణంలోని గీతా మందిర్ లో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవస్థానం లో అధ్యయనోత్సవ సహిత ధనుర్మాస మహోత్సవలు భాగంగా ఈనెల 10వ తేదీన (శుక్రవారం) రోజున వైకుంఠ ఏకాదశి మహోత్సవం ప్రత్యేక పూజలలో పాల్గొవాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గీతా మందిర్ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బండారు కుశలయ్య సభ్యులు యాదగిరి, ప్రసాద్ లు బుధవారం అందజేశారు.

# మరణములోనూ జీవించిన ఆదర్శ మహిళ



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : మరణములోనూ జీవించిన ఆదర్శ మహిళ సోమా సరోజినీ అని స్పందన శరీర అవయవ దాన సంస్థ అధ్యక్షులు గుండా రమేష్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48వ వార్డుకు చెందిన సోమ సరోజిని (85) అనారోగ్యంతో మృతి చెందినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమా సరోజిని జీవించి ఉన్నంతకాలం సమాజానికి సేవలందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేదని కొనియాడారు. తాను మృత్యువుతో పోరాడు తూ తన మరణం పిడప శరీర భాగాలను ఆపదలో ఉన్న అవసరమైన వారికి దానం చేయాలని సంకల్పించగా వారి కుటుంబ సభ్యులు గుంటూరు రవి నాగలక్ష్మి దంపతులు ఆమె ఆఖరి ఆశయాన్ని నెరవేరుస్తూ పార్థివ దేహాన్ని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ వైద్య కళాశాలకు విద్యార్థుల పరిశోధన నిమిత్తం అందజేయడం జరిగిందని తెలిపారు. ఆమె త్యాగనిరతిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మరణించిన శరీర దానం ద్వారా నలుగురికి జీవితాలలో వెలుగు నింపాలనే ఆమె ఆకాంక్ష సమాజానికి ప్రేరణగా నిలిచిందని కొనియాడారు. ప్రతి ఒక్కరు తమ మరణాంతరం శరీరాన్ని బూడిద చేయకుండా ఇంకొకరికి ఉపయోగపడే విధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన శరీర అవయవదాన సంస్థ ప్రధాన కార్యదర్శి మిట్టకో ల కోటయ్య కోశాధికారి పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులు పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : ధరణి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, కేతేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి ఫైళ్లను, ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించారు. సక్సేషన్, మ్యుటేషన్లను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని, ఎక్కువ రోజులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని అన్నారు. భూమి సమస్యలతో పాటు, ఇతర రెవిన్యూ అంశాలకు సంబంధించిన పిర్యాదులన్ని సకాలంలో పరిష్కరించి సమస్యలు లేని కార్యాలయంగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి విషయంపై క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని,క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించే వాటిని క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించి పరిష్కరించాలన్నారు.ఎలాంటి సమస్య లేకున్నా పదేపదే సమర్పించే బోగస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి కేంద్రకరించి మరో సారి దరఖాస్తు చేయకుండా చర్య తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బండపాలెం గ్రామానికి చెందిన భూమి సమస్యపై వచ్చిన పిర్యాదుదారులతో మాట్లాడారు. భూమి మోకా పై ఉన్నవారు, పట్టా వివరాలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివాదం ఉన్న భూమి విషయం లో ఇరువైపులా నిరభ్యంతర ధ్రువపత్రాన్ని తీసుకొని భూమి మోకా మీద ఉన్న వారికి నిబంధనల ప్రకారం పట్టా చేయాలని తహసిల్దారు మధుసూదన్ రెడ్డికి సూచించారు. ఎంపిడిఓ తో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం కొరవకుండా చర్యలు తీసుకోవాలని ,ఇందిరమ్మ ఇండ్ల సర్వే డేటా ఎంట్రీ తదితర అంశాలపై సూచనలు చేశారు. తరచు పాఠశాలలు,ఇతర సంస్థలు సందర్శించాలని ఆదేశించారు. తహసిల్దార్ మదుసూదన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

చేయడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జ్ సాదినేని శ్రీనివాసరావు, భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ శాఖ అధ్యక్షుడు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ విధానాలు ఆ పార్టీ ప్రతిష్ట దిగజారుతుందనీ పేర్కొన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భాజపా కార్యాలయల లపై గాని కార్యకర్తలపై గాని నాయకులపై గాని దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ దేశం కోసం ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వమని తెలంగాణలో భాజపా బలంగా అయితున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఓర్వలేక ఇటువంటి కుహనా దాడులకు పాల్పడిందని ఆయన విమర్శించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో



భాజపా స్టేట్ కౌన్సిల్ మెంబర్ కనపర్తి సత్యప్రసాద్, సీనియర్ నాయకులు బంటు సైదులు, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు కొండేటి సరిత, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి సూర్యాపేట కిసాన్ మోర్చా ఇన్చార్జ్ చల్లమల్ల సీతారాం రెడ్డి జిల్లా నాయకులు రాజశేఖర్ నాయక్, జవ్వాజి సత్యనారాయణ యాదవ్ పట్టణ నాయకులు పెద్ద బోయిన వెంకటరమణ , బంటుగిరి, చిలుకూరు శ్యామ్, శేఖర్, మేడి నవీన్, గుండ్లపల్లి శ్రీకాంత్, నక్క రవి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిస్టు రమణ, ఉప్పల లక్ష్మారెడ్డి ,మండల సోములు, పెద్దమాం పాతకోటి సైదులు, జంగిల్ రవి, పెదమాం భరత్, గుండ్లపల్లి శ్రీకాంత్, మంద గిరి, నక్క శ్రీనివాస్ , ఆర్టిస్ట్ కొంగరి రమణ, రాజిరెడ్డి, యాదమ్మ, నందికొండ హరిప్రసాద్, కనపర్తి రాంప్రసాద్, మోదల అశోక్, జగదీష్, మోతే రాంబాబు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు

8 : మండలాలు అభివృద్ధి పథంలో నడవాలి అంటే సంబంధిత మండల అభివృద్ధి అధికారులు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపి.ఎమ్ లు సీసీలు, మున్సిపల్ కమిషనర్ తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మండల అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు త్రాగునీరు , మహిళలకు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని గుర్తించుట, బాల్య వివాహాల నిర్మూలన, మైక్రో ఎంటర్ప్రైజెస్ పార్కుల ఏర్పాటు మండల అభివృద్ధి పై చర్చించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండలాలు అభివృది పథంలో నడిస్తేనే జిల్లా అభివృద్ధి పథంలో ముందుంటుందని దీనికి మండల ప్రజా పరిషత్ అధికారుల పాత్ర చాలా కీలకమని గ్రామాలలో పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు ఎవరూ కూడా ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు బాల్య వివాహాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూమిని గుర్తించడంలో కృషి చేయాలన్నారు , సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని దూర దృష్టితో ఆలోచించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు.



మిర్యాలగూడ, యదార్థవాది, జనవరి 8 : మిర్యాలగూడ పట్టణ శివారు ధనుర్మాస వేడుకల్లో రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి మందిరంలో బుధవారం మంగళ శాసన పాశురం వేడుకలు జరిపారు. మహిళలు హారతులతో తరలివచ్చి ఆలయ పరిసరాల్లో దీపాలు వెలిగించి పూజలు చేశారు. పట్నం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు శ్రీనివాస బాబు, విక్రమ్, పద్మ భవాని కళ్యాణి సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# జిల్లాలో టీ.బి నియంత్రణకు పటిష్టచర్యలు

**-ఆరోగ్య శాఖ తీసుకున్న చర్యలు హర్షనీయం**

**-టీ.బి సభ్యుల బృందం కితాబు**




మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : జిల్లాలో జాతీయ టి.బి సభ్యుల బృందం పర్యటనలో భాగంగా బుధవారం అల్లాదుర్గ్ మండలం ముప్పారం గ్రామంలో జరుగుతున్న నిక్షయ్ శిబిర్ను జాతీయ టీ.బి సభ్యుల బృందం సందర్శించారు. గ్రామంలో పర్యటించి ప్రజలను టీ.బి పై అవగాహన నను పరిశీలించారు. అనతరం వారు ప్రజారోగ్యంపై వైద్య ఆరోగ్య శాఖ తీసుకున్న చర్యలు హర్షనీయమని తెలిపారు. మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో టీ.బి నియంత్రణకు విశేష కృషి చేస్తున్నట్లు, అదేవిధంగా ప్రజా ఆరోగ్యపరిరక్షణ ధ్యేయంగా డెంగ్యూ మలేరియా నివారణకు ఆరోగ్య శాఖ యంత్రాంగం పగడ్బందీగా చర్యలు తీసుకుంటుందని క్షేత్రస్థాయిలో డెంగ్యూ మలేరియా నివారణకు ఫ్రైడే -డ్రై డే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని పరిసరాల పరిశుభ్రత పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. అనంతరం జాతీయ టీ.బి సభ్యుల బృందం మెదక్ జిల్లా ఆస్పత్రిలో టీ.బీ నాట్ సెంటర్ ను పరిశీలించారు. జాతీయ టీ.బి బృందంలో డాక్టర్ సంజీవ్ చౌహన్, అభిషేక్, విష్ణు రాజేశ్వరి, జిల్లా టీ.బి అధికారి నవీన్ కుమార్, అల్లాదుర్గ్ వైద్యాధికారిని సారిక తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మెదక్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజే బుధవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులను అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని గజిటెడ్ అధికారులను కోరారు ఈ సందర్భంగా అధ్యక్షులు విట్టల్, కార్యదర్శి నాగభూషణం గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కోశాధికారి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వేణు, ఏ ఆర్ మహేష్ సౌజన్య మధులత జెంట్స్ సెక్రెటరీ నాగరాజు హరి వెంకటప్రసాద్ బాల్నర్సయ్య శిరీష స్వరూప రాథోడ్ ఆర్గనైజర్ సెక్రెటరీ సుదర్శన్ యాదగిరి పబ్లిసిటీ సెక్రెటరీ వెంకట రాజశేఖర్ ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి కల్చరల్ సెక్రెటరీ నరేందర్ జాయెదలి స్పోర్ట్స్ సెక్రటరీ సుధాకర్ మరియు పి మహేష్ కిష్టయ్య లింగేశ్వర్ గంగాధర్ మరియు జిల్లా అధికారులు డిపిఆర్ఓ డిపిఓ డిఆర్డిఏ సిపిఓ అన్ని శాఖధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ విజయవంతం చేయడం జరిగింది.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు




జగిత్యాల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ బుధవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఎస్సారెస్పీ డిఇలు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల,నీటి నిల్వలు, పంటకాల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని,ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరాలు తీర్చాలని,అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని,వారబంధి ద్వారా జొన్1, జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని,మన ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని,కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం, ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంతక అందడం లేదని,వారబంధీ రోజులను కూడా పెంచాలని కూడా సూచించడం జరిగిందనీ,జంగనాల ప్రాజెక్ట్ గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగిందనీ,గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దికొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని,అదే రంగధామునీ పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని,ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడనుండి నీరు అందించాలి,ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని,ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని,గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని కూడా ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి,మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తెలిపారు.ఇట్టి సమావేశంలో రైతుల వారి సూచనలు తీసుకున్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదు, ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అనన్నారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమేనా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ, డి ఇ లు ఇంజనీరింగ్, అధికారులు, ఎలక్ట్రిసిటీ, శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అసాంక్రమిక వ్యాధుల పై హైదరాబాద్ లో జరుగుతున్న జాతీయ సెమినార్లో భాగంగా ఫీల్డ్ విజిట్ లో సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న అసంక్రమిత వ్యాధుల కు అందుతున్న వైద్య సేవలను పార్థసారథి సేన్ శర్మ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉత్తర ప్రదేశ్, ఆర్.వి కర్నన్ కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ తెలంగాణ, ఆరాధన పట్నాయక్ మేనేజింగ్ డైరెక్టర్ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్, విజయ్ దయ రామ్ మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ చతిస్గడ్, డాక్టర్ భారతి దీక్షిత్ మేనేజింగ్ డైరెక్టర్ నేషనల్ హెల్త్ మిషన్ రాజస్థాన్, ఇంద్రాణి కౌశల్ సీనియర్ ఈ ఏ మినిస్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్, డాక్టర్ అకౌసరహి మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ హెచ్ ఎం నాగాలాండ్ వివిధ రాష్ట్రాలకు చెందిన , ఎన్సీడీ కార్యక్రమ అధికారులు సిద్ధిపేట లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఎన్ సి డి సెంటర్ ను తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, డయాలసిస్ సెంటర్, ములుగు, మర్కుక్, కుకునూరు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మామిడియాల, నెమటూర్, ఎర్రవల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లను, బస్తీ దవాఖాన, కాలకుంట కాలనీ, పట్టణ ఆరోగ్య కేంద్రం నాసరపుర సందర్శించారు. అక్కడ జరుగుతున్న అసంక్రమిక వ్యాధుల సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలను, వారికి లభిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో ఆరోగ్య శాఖ అధికారుల బృందంతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి జిల్లాలో అసంక్రమిక వ్యాధుల వైద్య సేవలకొరకు ప్రభుత్వం కల్పించిన వైద్య సౌకర్యాలను, వైద్య సేవల వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ విమల తామస్, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శాంతి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాం

**-దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 1వ తేదీ**

**-పరీక్ష తేదీ 23-02-2025**

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : 2025 - 26 విద్యా సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5 వ తరగతిలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆయా గురుకులాలు స్వీకరిస్తున్నాయి. అలాగే ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 వ తరగతి నుంచి 9 వ తరగతి వరకు ఖాళీల భర్తీకి, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ గౌలి దొడ్డి, అలుగునూర్ సీఓఈలలో 9 వ తరగతి లో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలలో 8వ తరగతి లో ప్రవేశాలు, టీజీఎస్ డబ్ల్యూఆర్ఈఐఎస్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజిగిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రకటన జారీ చేశారు. దరఖాస్తుని https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో మాత్రమే సమర్పించాలని సూచించారు. ఆయా ఖాళీల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే నెల 01-02-2025 ఆఖరి తేదీగా ప్రకటించారు. పరీక్ష 23-02-2025న నిర్వహించనున్నారు.అప్లై చేసుకునేందుకు కావలసిన సర్టిఫికెట్లు కులం, ఆదాయం, ఆధార్ కార్డు, జనన ధృవీకరణ, ఫోటో కావాలి.. అభ్యర్థుల సహాయార్థం కలెక్టరేట్ లో సహాయ కేంద్రం అభ్యర్థుల సహాయార్థం సర్టిఫికెట్స్ సత్వరం జారీ చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యలయ పనివేళ్ళల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 05 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు.

# అనారోగ్య బాధితులకు తక్షణ సహాయం

సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 : జిల్లాలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి అండగా నిలిచిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి భరోసా అందించారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలకేంద్రానికి చెందిన కంసాని మహేశ్ కుమార్తె సమంత కొద్దిరోజులుగా బోన్ క్యాన్సర్ తో బాధ పడుతున్నారు. దవాఖానలో చికిత్స అందించేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి కి చెందిన గోపగాని వీరస్వామి గౌడ్ భార్య లివర్ సంబంధిత అనారోగ్య సమస్యతో బాధ పడుతున్నారు. తమ వైద్యానికి ఆర్థిక సహాయం అందించాలని ఆయా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వారు బుధవారం విన్నవించారు. వారి సమస్యలపై వెంటనే చలించి తక్షణ ఆర్థిక సహాయం కింద కంసాని మహేశ్ కుమార్తె సమంతకు రూ. లక్ష, గోపగాని వీరస్వామి గౌడ్ కు రూ. 50 వేల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. తమకు సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు కృతజ్ఞతలు తెలిపారు.



పోనీ, అని అన్యాయపు పోకడలు సహించరు' అన్న శ్రీశ్రీ మాటలను నేటి యువతీ యువకులు కొందరు నిజం చేస్తున్నారు. నేటి తరం సాహిత్యాన్ని పట్టించుకోవటం లేదనే వాదనను పటాపంచలు చేస్తున్నారు. భాష ఏదైనా సాహిత్య పిపాసులుగా నేటి యువతీ యువకులు ముందుకు దూసుకొస్తున్నారు. ఇలాంటి వారికి వేదికగా 35వ విజయవాడ పుస్తక మహోత్సవం (ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం) నిలిచింది. సందర్శకులతోపాటుగా బుక్‌స్టాల్స్ నిర్వహణలోనూ, రచన, ప్రచురణ ప్రక్రియల్లోనూ చాలామంది యువత చాలా స్టాళ్లల్లో కనిపిస్తున్నారు.

ఈ పుస్తక మహోత్సవంలో మొత్తంటా 270 స్టాళ్లు ఏర్పాటు చేశారు. చిన్న పిల్లల పుస్తకాల నుంచి పెద్దల వరకూ, మహిళలు, యూనివర్శిటీ, రీసెర్చ్, వైద్యం, కంప్యూటర్, ఇంజనీరింగ్, ఎఐ, ఎంఐ వంటి సబ్జెక్టు, సాహిత్యం, కథలు, కవితలు, చరిత్ర, జనరల్‌నాలెజ్డ్, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పుస్తకాలు, విదేశీ భాషలకు సంబంధించిన పుస్తకాలు సైతం ఇక్కడ కొలువు తీరాయి. అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అవసరమైన పోటీపరీక్షల మెటీరియల్ ఇక్కడ అందుబాటులో ఉంది. ఆయా స్టాళ్లలో ఎక్కువ మంది యువత కనిపిస్తుండటం ద్వారా సాహిత్యానికి ఏమాత్రం ఆదరణ తగ్గలేదనేది స్పష్టమవుతోంది.

**నలుగురు యువకుల 'కథ':** ఆకర్షణీయమైన ఉద్యోగాలను సైతం వదిలి పెట్టి 'కథల' ఊతంతో పాఠశాల విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తున్నారు కాకినాడకు చెందిన నలుగురు యువకులు. వారే రవి, వంశీ, సిద్ధు, సుదర్శన్. విద్యారంగంపై ఆసక్తితో ఈ నలుగురు మిత్రులు కలిసి చేస్తున్న వినూత్న ప్రయత్నమే 'టేల్స్ టు టీచ్' అనే అంకుర సంస్థ. 'లెర్న్ త్రూ స్టోరీస్' అనేది వీరి నినాదం. పాఠశాల స్థాయి సబ్జెక్టులను సైతం విద్యార్థులు సులువుగా నేర్చుకునేందుకు ఉపయోగపడే కథల పుస్తకాలను వీరు రూపొందిస్తున్నారు. బట్టీ పట్టే విధానాన్ని దూరం చేయడానికి, సైన్సు, లెక్కలు, సోషల్ వంటి సబ్జెక్టుల పై పిల్లలకు ఆసక్తి పెంచడానికి, ఆయా అంశాలను కథల రూపంలో అందిస్తున్నారు. కథల ద్వారా నేర్చుకోవడం వల్ల చదివింది చాలా కాలం పాటు గుర్తుంటుందని, భాష, భావవ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడతాయని పలు నివేదికలు కూడా తెలుపుతున్నాయి. వీరు రూపొందించిన 'హలో డాక్టర్', 'ద సైంటిస్ట్ గ్రాండ్ పా' కథల పుస్తకాలు రైటర్స్ స్టాల్ (స్టాల్ నంబర్ 43)లో ప్రదర్శన, కొనుగోలుకు ఉంచారు. హైదరాబాద్ బుక్ ఫెస్టివల్‌లో విశేష ఆదరణను పొంది 600 కాపీలు అమ్ముడైన ఈ కథల పుస్తకాలు, విజయవాడ బుక్ ఫెస్టివల్‌లో సైతం పిల్లలను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. చిన్ని చిన్ని కథల ద్వారా అత్యంత విలువైన జీవిత పాఠాలు నేర్చుకోవచ్చునని చాటిచెప్పిన 'పంచతంత్ర'ను స్ఫూర్తిగా తీసుకుని, కథల ద్వారా సైన్స్, లెక్కలు, ఇతర క్లిష్టమైన సబ్జెక్టులను వివరిస్తున్నట్టు వారు చెబుతున్నారు. మరిన్ని కథల పుస్తకాల ద్వారా పిల్లల నైపుణ్యాలను, జ్ఞానాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమని ఈ యువకులు చెబుతున్నారు. వంశీకృష్ణ రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో అకౌంట్స్ విభాగంలోనూ, హైదరాబాద్‌కు చెందిన రఘునందన్ వద్ద టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఆయన రాసిన ది గ్రేట్ ఇండియన్ ట్రెజర్, ది ఐడియా రిజల్యూషన్ పుస్తకాలు పుస్తక మహోత్సవంలో హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. భారత స్వాతంత్ర్య సంగ్రామంలోనూ, అనంతరం పరిణామాల్లోనూ నేటి యువత స్ఫూర్తిపొందటానికి ఎలా ప్రేరణ పొందాలో ఈ పుస్తకాల్లో ప్రేరణాత్మకమైన కథలుగా మలిచారు.

**రైటర్స్ స్టాల్‌లో సరికొత్తగా:** 42 నుంచి 43 వరకూ ఉన్న స్టాళ్లలో రచయితలు రాసిన పుస్తకాలను వారే విక్రయించుకుంటున్నారు. 56 మంది రచయితల పుస్తకాలను ఈ స్టాళ్లలో ఉంచారు. రచయితలే స్వయంగా సందర్శకులకు తమ పుస్తకాల గురించి వివరిస్తున్నారు. అక్కడికి వచ్చే రచయితలు, కవులు, కళాకారులు వారితో ఫొటోలు దిగి కరచాలనాలు చేస్తూ సంతోషంగా గడుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, ఈ స్టాల్‌ను సమన్వయం చేస్తున్నారు. 157వ స్టాల్‌లో అజూ పబ్లిషర్స్ ప్రచురించిన 'అమ్మడైరీలోని కొన్ని పేజీలు' నవల విరివిగా అమ్ముడవుతోంది.

**రాజ్యాంగం, అంబేద్కర్, కారల్‌మార్క్స్ పుస్తకాలకు ఆదరణ:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలనే కుతంత్రాలు పన్నుతున్న వేళ, ఈ పుస్తక మహోత్సవంలో భారత రాజ్యాంగం, రాజ్యాంగ పీఠికలు, చట్టాలు తదితర పుస్తకాలకు ఎక్కువగా ఆదరణ కనిపిస్తోంది. సందర్శకులు ఎక్కువగా ఈ తరహా పుస్తకాలు, వాటికి సంబంధించిన లేటెస్ట్ బుక్స్, విమర్శనా గ్రంథాలను సైతం కొనుగోలు చేస్తున్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన ఇతర పుస్తకాలకు, కారల్‌మార్క్స్ రచనలకు ఈ పుస్తక మహోత్సవంలో ఆదరణ కనిపిస్తోంది. 40 ఏళ్లు దాటని యువతీ యువకులు తాజాగా రాసిన దాదాపు వంద కథ, నవల, కవితా సంపుటాలు ఈ ఫెస్టివల్‌లో లభ్యమవుతున్నాయి. సందర్శకుల్లోనూ పెద్ద సంఖ్యలో యువతీ యువకులు. పిల్లలను వెంట తీసుకొస్తున్న తల్లిదండ్రులు కనిపిస్తున్నారు.



**మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** పేద ప్రజలకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా కల్పిస్తున్నారు.మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన జర్పుల పెంగ్ల బాయి కి అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 2 లక్షల 50వేల ఎల్ఓసి మంజూరు చేయించారు.మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను అందజేశారు.2 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు పెంగ్ల బాయి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం

### - ఎమ్మెల్యే విజయ రమణ రావు



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 08:** దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు, లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగుల ను ఎంపిక చేసామని , ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకారణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘోర ప్రమాదం.. లారీ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్, క్లీనర్



**హుజూరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** బుధవారం తెల్లవారు జామున ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. అదుపుతప్పిన లారీ చెట్టును ఢీకొట్టడంతో క్లీనర్ మృతి చెందిన ఘటన కరీంనగర్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లో కి వెలితే.. కృష్ణా జిల్లా నాచారం నుంచి లోడ్ వేసుకొని గుజరాత్ వెళ్తున్న లారీ.. హుజూరాబాద్ మండలం మాందాడి పల్లిలో వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారి పై అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. దీంతో ముందు బాగు పూర్తిగా ధ్వంసం కావడం తో లారీ క్యాబిన్ లో డ్రైవర్, క్లీనర్ ఇరుకున్నారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా ప్రమాద స్థలానికి చేరుకొని క్యాబిన్ లో ఇరుకున్న వారిలో డ్రైవర్ ను బయటకు తీశారు. అయితే తీవ్రగాయాలైన క్లీనర్ అందులోనే మృతి చెందాడు. డ్రైవర్‌ను బయటకు తీసిన స్థానికులు, ఫైర్ సిబ్బంది.. అతన్ని చికిత్స నిమిత్తం.. హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గంగారాం తండాలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం



**చొప్పదండి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలోని గంగారాం తండా గ్రామంలో బుధవారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఆదిత్య హాస్పిటల్ డాక్టర్ మనోహర్ వేపూరి ఎంబీబీఎస్ 230 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవ చేయాలనే సదుద్దేశంతో డాక్టర్ మనోహర్ ఎంబిబిఎస్ ఆదిత్య హాస్పిటల్ ఏర్పాటు చేసి ఎంతో మంది రోగులకు అత్యుత్తమమైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నారని అన్నారు..గ్రామస్తుల ఆహ్వానం మేరకు గంగారం తండాలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బోజ్యా నాయక్, తాజా మాజీ ఎంపిటీసి వినోద్,యూత్ నాయకులు అల్లేశ్వరి గణేష్,ఆర్ ఎంపి, పి ఎంపి కొడిమ్యాల మండల ప్రధాన కార్యదర్శి రామిడి సతీష్ రెడ్డి,ప్రథమ చికిత్స వైద్యులు రొక్కం రాజేందర్ రెడ్డి, గంగాధర్, గ్రామ ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది రాజు, భరత్, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాహిత కార్యక్రమాల్లో లైన్స్ క్లబ్ ముందుండాలి

## ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావు





**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** కమాన్ పూర్ లైన్స్ క్లబ్ ప్రజాహిత కార్యక్రమాల్లో ముందుండాలి అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా లైన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ .వెంకటేశ్వరరావు అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదర్శ నగర్ లోని సాన గార్డెన్ లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్. వి. రావు చేతుల మీదుగా మండలంలోని నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్బంగా ఎన్. వి. రావు మాట్లాడుతూ... కమాన్ పూర్ లయన్స్ క్లబ్ ఏర్పాటుయైన అనాతి కాలంలోనే సేవ కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర దానం, శరీర దానం కార్యక్రమాలతో పాటు నిరుపేద కుటుంబాలకు ఆపదలో అండగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం నిరుపేద మహిళలకు స్వయం శక్తితో జీవించేందుకు కుట్టు మిషన్ లు పంపిణి చేసి వారి జీవనోపాదికి తోడ్పాటునందించడం హర్షనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడ సేవా కార్యక్రమాలు చేపడుతూ.. ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇనగంటి భాస్కర్ రావు, చెప్పాల సమ్మయ్య, గుమ్మడి అంజయ్య పటేల్, మచ్చగిరి రాము, వాలేటి వెంకటేశ్వర్ రావు, వినోద్ కుమార్, సంపత్ రావు, జయ ప్రకాష్ చౌడ, కంకటి శ్రీనివాస్, అతీఫ్, వెంకటేష్, జబ్బార్ ఖాన్, బండ సాయి శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ వేదింపులతో మనస్తాపం

### పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, యదార్థవాది ప్రతినిధి, జనవరి 08:** రుణ బకాయిల వేదింపులు ఓ వ్యక్తి ప్రాణాలు తీసాయి. జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు అధికారుల ఒత్తిడిని తట్టుకోలేక సిర్పూర్(టి) మండలం శివపూర్ గ్రామానికి చెందిన కారం సంతోష్ (30) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంతోష్ మంగళవారం సాయంత్రం తన ఇంట్లోనే పురుగుల మందు తాగడంతో, కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, సంతోష్ తీసుకున్న రుణంపై బ్యాంకు అధికారులు తీవ్ర ఒత్తిడి చేయడంతోనే అతడు మనస్తాపానికి గురై ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడని పోలీసులు తెలిపారు. బ్యాంకు మేనేజర్ సహా సంబంధిత సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు




**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 08,:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు ప్రోగ్రామ్ ఇన్చార్జి డాక్టర్ మేకల శరణ్య మారుతి యాదవ్, బహుమతి ప్రదాత మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ములుముడి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అబ్బుకేశవరెడ్డి తెలిపారు.

వివేకానందుని జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ యువజన దినోత్సవం అని పురస్కరించుకొని పిల్లల్లో పెద్దలపట్ల గౌరవాన్ని దేశభక్తిని పెంపొందించుటకు భవిష్యత్ వారు వేసే బాటిల్ సన్మార్గంలో నడవాలని ఉద్దేశంతో ఆన్లైన్ చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క పోటీలను ఐదు సంవత్సరాల నుండి 16 సంవత్సరాలు గల మీ పిల్లల చే స్వామి వివేకానందుని జీవిత చరిత్ర పై డ్రైవ్ వేయించి దాని ఫోటో తీసి ఫోటోతో పాటు తమ వివరాలు పేరు వయస్సు తరగతి పాఠశాల పేరు ఫోన్ నంబరు గ్రామము వివరాలను నైజీలో 9014255745 నంబర్కు వాట్స్అప్ చేయగలరు. ఈనెల 10వ తేదీన చివరి 6 గంటల వరకు లోపల అందజేయాలి. గెలుపొందిన వారికి బహుమతులు అంజయ్య బడును.

నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు చంద్రకార్ కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో నివాళు లర్పించారు. టీయుడబ్ల్యూజె దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాసు. అశోక్, టీయుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్థర్ లో జర్నలిస్టు చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, హత్యలు నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయ పడ్డారు.

మ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు. పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, టీయుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడుదామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళులర్పిం చారు. సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్, జిలకర రమేష్, మొదుంపల్లి సాగర్, ఈదునూరు జైపాల్, జాపతి సంజీవ్, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇవ్వడం జరుగుతుంది. రోడ్లు,గుట్టలు,పంటకి అనుకూలం లేని భూములకు మాత్రమే రైతు భరోసా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.రైతుల సూచనలు, సలహాల మేరకు ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగుతుంది.వ్యవసాయ పరంగా భూమి లేని వ్యవసాయ కూలికి 12 వేలు ఇస్తున్నట్లు మొదటగా 5 వేలు ఇస్తున్నట్లు తెలిపారు.రేషన్ కార్డులు విషయం లో నూతనంగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేశారు అని అన్నారు.3 లక్షల 60 వేల ఎకరాలకు ఆయకట్టుకు నీరు అందించే దిశగా డిండి కి 1800 కోట్ల రూపాయలతో ఈ బృహత్తర కార్యక్రమం తీసుకోవడం హర్షణీయం అన్నారు.త్రిబుల్ ఆర్ లో మన జిల్లా అభివృద్ధి చెందే దిశగా ప్రభుత్వం తొందరగా టెండరు స్థాయికి తీసుకొచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం పని చేస్తున్న పార్టీ రైతు రుణమాఫీ అలాగే రైతులకు బోనస్ ఇవ్వడం తో కేటిఆర్ కి మాత్రం నిద్రలో కూడా ఫార్ములా ఈ నే వస్తుంది అని అన్నారు.ఢిల్లీలో గాంధీ ని అగౌరపరిచేలా మాట్లాడిన అతను వెంటనే క్షమాపణ తెలపాలని అన్నారు.డైరీకి సంబందించిన సుమారు రోజుకు 4 లక్షల పాలు రావడం అమ్మడం 3 లక్షల లీటర్ల అమ్మకం జరుగుతుంది అన్నారు.పాడి రైతులకు గత ప్రభుత్వం లో సంస్థ కొంత లోటు లో ఉండటం వల్ల నేడు కొంత ఇబ్బందులు కలిగుతున్న ప్రభుత్వ సహాయ సహకరలతో 100 కోట్లు ప్రభుత్వం ఇవ్వడం తో మనకు బకాయి పడిన రైతులకు చెల్లింపు చేయడం జరుగుతుంది అన్నారు.

పాడి రైతులకు అందరికి కూడా దేశంలో ఎక్కడా చెల్లించని ధర 47 నుండి 48 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థలలో విజయ డైరీ నుండి అందించే దిశగా అడుగులు వేస్తూ నష్ట నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.దేవాలయాల్లో కూడా నెయ్యి ని దేవాదాయ శాఖ వారికి వెళ్లేలా చర్యలు 1500 టన్నుల పాల పౌడర్ ని శిశు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా మన విజయ డైరీ నుండి వారికి బలామృతం అందించే విధముగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## లక్షల డప్పుల వేల గొంతుల కళాకారుల మహా రథయాత్ర



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 8 (యదార్థవాది న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో మొదలైన లక్షల డప్పుల వేల గొంతుల కళాకారుల మహా రథయాత్రను ప్రారంభించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు బొట్టు దయాకర్ మాదిగ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఉమ్మడి జిల్లా ఇన్చార్జి నరసన్న మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ లుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ జిల్లా సీనియర్ నాయకులు శ్రీనివాస్ మాదిగ నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి అంతడుపుల సురేష్ మాదిగ మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మహాదేవపూర్ ఎంఎస్పి మన అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ సీనియర్ నాయకులు తుడ్చెర్ల దుర్గయ్య మాదిగ సమ్మయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి మండల అధ్యక్షులు చెర్పంగా చంటి మాదిగ ఎంఎస్పి భూపాలపల్లి మండల అధ్యక్షులు ఎర్రబద్రయ్య మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా రాష్ట్ర సీనియర్ నాయకులు కార్యకర్తలు విజయవంతం చేశారు.

## బంగారు మైసమ్మ దేవాలయంలో చోరీ..



**బెల్లంపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో ఓ దేవాలయంలో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కన్నాల జాతీయ ప్రధాన రహదారి పక్కన ఉన్న బంగారు మైసమ్మ దేవాలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడి తలుపులు పగలగొట్టి ప్రవేశించారు. బీరువా పగలగొట్టి అందులో ఉన్న 15 తులాల వెండి, పావుతులం బంగారం ముక్కుపుడకను ఎత్తుకెళ్లారు. అంతకుముందు దొంగలు సీసీ టీవీ కెమెరా కేబుల్ ను కట్ చేశారు. సంఘటన సమాచారం తెలియగానే బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, తాళ్ల గురజాల ఎస్సై రమేష్ ఘటన స్థలాన్ని సందర్శించారు. పోలీస్ జాగిలాలు, క్లూస్ టీం రంగంలోకి దిగింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-నిరుద్యోగ వ్యవస్థ నిర్మూలించడమే లక్ష్యం**

**-పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బిఎన్ రావు**

**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** రాష్ట్రంలో పట్టాభద్రుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి సమస్యలను వివరించడానికి మండలిలో తన వంతు పాత్రను పోషించడానికి కృషి చేస్తానని మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బి ఎన్ రావు స్పష్టం చేశారు బుధవారం హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ నిరుద్యోగుల సమస్యలపై తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తాను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నానని పట్టాబద్రులు ఎమ్మెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే నిరుద్యోగుల పక్షాన నా వంతు కృషి చేస్తానని అందులో భాగంగా నా వంతు పాత్రను పోషిస్తానని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కృషి చేస్తానని చెప్పారు దేశంలో ఉన్న మూడు రంగాలలో అత్యధికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సేవల రంగంపై బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు శ్రద్ధ చూపటం లేదన్నారు. ప్రధానంగా విద్య రంగంలో లోపం ఉందని, విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేసే సిలబస్ లేదన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, విద్య వైద్య రంగాల పై శ్రద్ధ చూపితే నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడంలో తనవంతుగా కృషి చేస్తానని వివరించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నిరుద్యోగులు, పట్టబద్రులు గెలిపించాలని ఆయన కోరారు.

## మార్నింగ్ 3 గంటలకే సెక్టార్ అధికారులు విధులకు హాజరుకావాలి

**-రివర్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం చేయాలి**

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాచలం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8:** శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం మరియు వైకుంఠ ద్వార దర్శనం వివిధ సెక్టార్లలో విధులు నిర్వహించే అధికారులు 10వ తేదీ ఉదయం 3 గంటలకు తమ వీధులలో అందరూ హాజరు కావాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని మిథిలా స్టేడియం ప్రాంగణంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు విధులు కేటాయించబడిన వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్లలో డ్యూటీలు కేటాయించబడిన అధికారులు పదో తేదీ ఉదయం విధులలో చేరుకొని భక్తులు మరియు వీఐపీలు, వీవీఐపీలు వారి సెక్టార్లలో కూర్చునే విధంగా చూడాలని, వృద్ధులు, చిన్నపిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లను, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు పోలీస్ సహకారం తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య శిబిరానికి తరలించి వైద్య చికిత్సలు చేయించాలన్నారు. వీఐపీలు వివిఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా ఏమైనా గొడవలకు దిగితే పోలీస్ సహకారం తీసుకొని గొడవలు కాకుండా చూడాలని, దేవుని దగ్గర అందరం సమానమే అని వారికి నచ్చ చెప్పాలన్నారు. ఏమైనా సమస్య ఉంటే వెంటనే వాకిటాకిల ద్వారా కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా తొమ్మిదవ తారీకు సాయంత్రం తెప్పోత్సవం 10 వ తారీకు ఉత్తర ద్వార దర్శనాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా అధికారులు కృషి చేయాలని, అధికారులకు ఆర్డిఓ కార్యాలయంలో భోజన వసతి సౌకర్యాలు కల్పించామని అన్నారు. ఈ సంవత్సరం ఏరు (రివర్) ఫెస్టివల్ ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కార్యక్రమం రూపొందించడం జరిగిందని 9, 10, 11 తేదీలలో సాయంత్రం గిరిజనులకు సంబంధించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ అలాగే ఆదివాసి గిరిజన వంటకాలు, గోదావరిలో బోట్ సౌకర్యం, ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియం పర్యాటకుల కోసం ప్రత్యేకంగా గోదావరి పక్కన ప్రత్యేక క్యాంపెయింగ్ ఏర్పాటు చేశామని, ఈ మూడు రోజులే కాకుండా ప్రతిరోజు నిర్వహించి మార్చి వరకు కొనసాగించేలా చేస్తున్నామని అన్నారు. రివర్ ఫెస్టివల్ లో ఆదివాసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళల ద్వారా ఆదివాసి వంటకాలు మరియు ఇతర కళాఖండాలు ఆదివాసి కల్చర్ కు సంబంధించిన వస్తువులు అమ్ముకొని వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడానికి స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులు రివర్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**-స్వయం సహాయక సంఘాల ద్వారా వెయ్యి మెగావాట్ల ఉత్పత్తి**

**-త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం**

**-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**భద్రాద్రి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8 :** రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి వెయ్యి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బులు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా



ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది. భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పీఎం కూసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టిజి రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని, దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

విషయాన్నే నేటికీ ఎందరో పరిశోధకులు పరిపరి విధాలుగా అధ్యయనాలు చేసి నిరూపిస్తున్నారు కూడా! మందహాసమైనా.. వికటాట్టహాసమైనా.. నవ్వులు రువ్విన ప్రతిసారీ మానసిక ఒత్తిళ్లన్నీ దూరమైపోతాయి. మనం నవ్వినప్పుడే కాదు, ఎదుటివారి నిష్కల్మషమైన నవ్వును చూసినప్పుడూ.. మనసు తేలికపడుతుంది. మనసారా నవ్వినా, మనసైన వారి నగుమోము చూసినా.. శరీరంలో ఒత్తిడి కలిగించే హార్మోన్లు బలహీనమవుతాయని కొన్ని పరిశోధనల్లో తేలింది. అదే సమయంలో రోగ నిరోధక శక్తిని పెంచే కణాల సంఖ్య కూడా పెరుగుతుందని వెల్లడైంది. అంతేకాదండోయ్. కిలకిల నవ్వులు చిలికినపుడు.. శరీరంలో ఎండార్ఫిన్లు విడుదలై నాడీ వ్యవస్థను చైతన్య పరుస్తాయట. రక్త ప్రసరణను కూడా ప్రభావితం చేసే శక్తి నవ్వుకు ఉంది. రక్తపోటు, గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు.. నవ్వుతూ బతికితే ఆరోగ్యం మెరుగవుతుంది. అందుకే మనోవ్యాధులకే కాదు శారీరక రోగాలకూ 'లాఫ్టర్ థెరపీ' మంచి ఔషధం అంటారు వైద్యులు. నవ్వు మంచిదని..



అసందర్భంగా నవ్వొద్దు. మయసభలో ద్రౌపది నవ్వు కురుక్షేత్ర సంగ్రామానికి నాంది పలికింది. నవ్వులపాలు కాకుండా ఎన్ని నవ్వులు రువ్వినా వచ్చే ముప్పేం లేదు. ఒక్కో నవ్వుకు ఒక్కో అర్థం కూడా ఉందని శాస్త్రకారుల అభిప్రాయం. మోనాలిసా చిత్తరువులో మందహాసం వెనుక మతలబు కనుక్కోవడానికి గతంలో ఎన్నో పరిశోధనలు జరిగాయంటే ఆశ్చర్యం కలగకమానదు. ఏదేమైనా.. నవ్వుతూ బతకడంలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదన్నది సత్యం. అందుకే మనసారా నవ్వండి.



నేటితరం పిల్లలు.. 'స్మార్ట్'గా తయారవుతున్నారు. చదువుల్లో 'టాప్' ర్యాంక్‌ల్లో ఉంటున్నారు. అయితే, ఇల్లు %-% స్కూలు తప్ప.. వేరే ఏదీ లేదన్నట్టుగా పెరుగుతున్నారు. చదువుల్లో ఫస్ట్ వస్తున్నా.. నలుగురిలో కలవలేక పోతున్నారు. బయటి ప్రపంచంలో అడుగుపెడితే.. బిత్తిరి చూపులు చూస్తున్నారు. వీరిలో కొందరు అతిగారాబం వల్ల ఇలా తయారైతే.. మరికొందరు 'స్మార్ట్ గ్యాడ్జెట్స్'తో స్మార్ట్‌లెస్‌గా మారుతున్నారు. ఇలా పెరిగే పిల్లలు.. భవిష్యత్తులో ప్రపంచంతో పోటీ పడలేరని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. భవిష్యత్ గురించిన విషయాలను వారికి బాల్యం నుంచే నేర్పించాలని

ఉండే ధరలను వారితోనే చదివించాలి. ఆ వస్తువు విలువ.. దానిని కొనడం వల్ల కలిగే ప్రయోజనం ఎంత? తదితర విషయాల గురించి చర్చించాలి. ఆ వస్తువు సరైన విలువ తెలుసుకోవడం, బేరాలు ఆడటం, మార్కెటింగ్‌పైనా అవగాహన కల్పించాలి.

బయటికి వెళ్లినప్పుడు ఎలాంటి పరిస్థితులు ఉంటాయో తెలియజేయాలి. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలో పిల్లలకూ నేర్పించాలి. ఆటలు ఆడుతున్నప్పుడో.. ఇంకేదో సందర్భంలోనో ఏదైనా ప్రమాదం జరిగి.. తోటి పిల్లలకు దెబ్బలు తగిలితే, ఎలా ప్రవర్తించాలో చెప్పాలి. వారికీ ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఒంటరిగా ఆలోచించకుండా.. ఇతరుల సాయం తీసుకోవడం నేర్పాలి.

ఇక ఇంట్లో.. ఎవరి దుస్తులు వారే జాగ్రత్త చేసుకోవడం నేర్పించాలి. తమ దుస్తులను ఉతకడానికి వాషింగ్ మెషిన్‌లో వేయడం మొదలుకొని.. ఆరేయడం, మడతపెట్టడం, అల్మారాలో సర్దుకోవడం దాకా ప్రతి పనిలోనూ వారి సహాయాన్ని తీసుకోవాలి. వంటగదిలోనూ.. కూరగాయలు తరగడం, గిన్నెలు శుభ్రం చేయడం నేర్పిస్తే.. కొన్నిరోజులకు వారి పనులు వారే చేసుకోగలరు.

# చలికాలంలో.. వేడివేడిగా!



చలికాలం.. వాతావరణం విభిన్నంగా ఉంటుంది. ఉదయాన్నే కమ్ముకునే పొగమంచు.. మనసుకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. అయితే.. ఆ ఆహ్లాదం వెనకే, అనారోగ్యమూ దాగి ఉంటుంది. చల్లని వాతావరణం.. శరీరానికి అనేక సమస్యలను తెచ్చి పెడుతుంది. అయితే, ఒక చిన్న చిట్కా ద్వారా.. ఇలాంటి ఎన్నో సమస్యలకు చెక్ పెట్టవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే 'వేడినీరు తాగడం'.. నిత్యకృత్యంగా చేసుకోవాలని సూచిస్తున్నారు. శీతకాలంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలు.. జలుబు, ముక్కుదిబ్బడ. ముఖ్యంగా, సైనసైటిస్ ఉన్నవారికి ఈ చల్లని వాతావరణం నరకమే!

ఉదయాన్నే ఒక గ్లాసు వెచ్చని నీరు తాగితే.. జలుబు, సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతులో శ్లేష్మాన్ని కరిగించడంలో వేడినీరు సాయపడుతుంది. వేడినీటి నుంచి వచ్చే ఆవిరి.. సైనస్ వల్ల కలిగే ఒత్తిడిని తగ్గిస్తుంది. చలి తీవ్రత పెరిగితే.. శరీరంలో రక్తనాళాలు కుంచించుకుపోతాయి. ఫలితంగా.. శరీర అవయవాలకు రక్త సరఫరా మందగిస్తుంది. అయితే.. వేడినీళ్లు అద్భుతమైన వాసోడైలేటర్‌గా పనిచేస్తాయి. ఇవి రక్తనాళాలను విస్తరింపజేసి.. రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. ఫలితంగా, గుండె ఆరోగ్యానికీ ప్రయోజనం చేకూరుతుంది. కండరాల నొప్పి నుంచీ ఉపశమనం కలుగుతుంది. చలికాలంలో కొందరిలో 'అచలాసియా కార్డియా' సమస్య కనిపిస్తుంది. అన్నవాహిక కండరాలపై ప్రభావం చూపే ఈ సమస్య వల్ల ఆహారం తీసుకోవడం, నీళ్లు తాగడం కూడా కష్టమైపోతుంది. అయితే.. అన్నవాహిక కండరాలను సడలించడంలో వేడినీరు సాయపడుతుంది. తద్వారా అచలాసియా లక్షణాలు తగ్గి.. ఆహారం, నీళ్లు మింగడం సులభం అవుతుంది. వేడినీటిని తాగడం.. జీర్ణవ్యవస్థకూ ప్రయోజనకరంగా ఉంటుంది. జీర్ణ అవయవాలకు రక్త ప్రవాహాన్ని ప్రేరేపిస్తుంది. వాటి పనితీరును మెరుగుపరుస్తుంది. వేడినీటిలో ఒక టీస్పూన్ నిమ్మరసం కలుపుకొని తాగితే.. ఆహారం త్వరగా విచ్ఛిన్నం అవుతుంది. శరీరం పోషకాలను మరింత సమర్థంగా గ్రహించేలా సాయపడుతుంది. మలబద్ధకం, కడుపుబ్బరం, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. వేడినీళ్లు.. పేగులను ఉత్తేజపరుస్తాయి. వాటి కదలికలను ప్రోత్సహిస్తాయి. ఆహారాన్ని సమర్థంగా విచ్ఛిన్నం చేస్తాయి. ఫలితంగా.. మలబద్ధకం దూరమవుతుంది.చల్లని వాతావరణానికి ప్రతిస్పందనగా శరీరం వణుకుతుంది. అలాంటి సమయంలో వేడినీటిని తాగడం వల్ల.. శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరిగి.. వణుకు తగ్గుతుంది.చలికాలంలో చెమట ఎక్కువగా పట్టదు. దీంతో శరీరంలోని వ్యర్థాలు లోపలే ఉండిపోతాయి. వేడినీరు తాగడం వల్ల.. శరీరంలో అంతర్గత ఉష్ణోగ్రత పెరిగి చెమట బాగా పడుతుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపించేస్తుంది. ఫలితంగా.. కాలేయం, మూత్రపిండాల పనితీరుకు భరోసా ఇస్తుంది.

# నాకొక గర్ల్‌ఫ్రెండ్ కావాలి!

స్విగ్గీ, జొమాటోల్లో.. బిర్యానీలు, పిజ్జాలు ఆర్డర్ ఇవ్వడం కామన్! గర్ల్‌ఫ్రెండ్స్, పెళ్లికూతురు కావాలంటూ రిక్వెస్ట్ పెట్టడమే వెరైటీ! గతేడాది ఇలాంటి వెరైటీలు ఎన్నో జరిగాయని చెబుతున్నది ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్.. జొమాటో! 2024లో 4,940 మంది.. తమకు 'గర్ల్‌ఫ్రెండ్'ను డెలివరీ చేయాలంటూ జొమాటోకు అభ్యర్థనలు పంపారట. మరో 40 మంది 'పెళ్లికూతురు' కోసం సెర్చ్ చేశారట. 2024 ముచ్చట్లను పంచుకుంటూ.. జొమాటో ఈ ఫన్నీ విషయాలనూ వెల్లడించింది. దేశంలో ఎన్నో మ్యాట్రిమోనీ సైట్లు, డేటింగ్ యాప్స్ ఉన్నా.. పెళ్లికూతుళ్లు, గర్ల్‌ఫ్రెండ్స్ కోసం ఫుడ్ డెలివరీ యాప్స్‌లో వెతకడంపై జొమాటో ఆశ్చర్యం వ్యక్తం చేసింది. 2024లో ఫుడ్ డెలివరీకి సంబంధించి ఢిల్లీ – జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్ ) అగ్రస్థానంలో నిలిచింది. దేశ రాజధాని ప్రాంతం నుంచి అత్యధికంగా 12.4 కోట్ల ఆర్డర్లు అందుకున్నట్టు జొమాటో వెల్లడించింది. ఆ తర్వాత స్థానాలు ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలు దక్కించుకున్నాయట. ఈ ప్రాంతాల నుంచి 10.5 కోట్ల ఆర్డర్లు వచ్చాయట. ఇక బెంగళూరు నగరం 30 లక్షల ఆర్డర్లు ఇచ్చి, ముంబయిని వెనక్కి నెట్టింది. ఒకేరోజు అత్యధిక ఆర్డర్లను పొందింది.. మే 12. జొమాటో ఆ రోజు 34.8 లక్షల ఆర్డర్లను అందుకున్నదట. జనవరి 29న అత్యల్పంగా.. 16.8 లక్షల ఆర్డర్లు వచ్చాయని సదరు సంస్థ చెప్పింది. మరో



ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. కేక్‌కు ఎక్కువ ఆర్డర్‌లు వచ్చింది డిసెంబర్ 25నో.. డిసెంబర్ 31నో కాదట. సెప్టెంబరు 22న వచ్చాయట. అందులోనూ.. 'అంబానీ పెళ్లి' అని సేవ్ చేసిన చిరునామాకు నాలుగు ఆర్డర్లు వచ్చాయట. బిర్యానీయే బాస్.. ఎప్పటిలాగే.. ఎక్కువ ఆర్డర్లు పొందిన ఆహార పదార్థంగా బిర్యానీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నది. 2024లో అత్యధికంగా 9కోట్ల 10 లక్షల మంది బిర్యానీని ఆర్డర్ చేశారట. ఆ తర్వాత 5 కోట్ల 80 లక్షల ఆర్డర్లతో పిజ్జా రెండో స్థానాన్ని దక్కించుకున్నది. ఇక భారతీయుల ఫేవరెట్ డ్రింక్స్ విషయానికి వస్తే.. టీ, కాఫీలే దక్కించుకున్నాయట. 77.7 లక్షల టీలు, 74.3 లక్షల కాఫీలను జొమాటో డెలివరీ చేసిందట.

# ప్రతి రోజూ ఇది తినండి.. వృద్ధాప్యం దరిచేరదు

మన ఆరోగ్యంపై మన ఆహారపు అలవాట్ల ప్రభావం ఎంతో కీలకంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారం మన శరీరం ఫిట్‌నెస్, చర్మ సౌందర్యానికి దోహదపడుతుంది. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన తర్వాత శరీరంలో జరుగే మార్పులను అదుపు చేయడం కోసం సరైన ఆహారపు అలవాట్లు అవసరం. ఈ వయసులో జీవక్రియ మందగించడం, కండరాల బలహీనత, కొవ్వు పేరుకుపోవడం మొదలైన సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ సమస్యలను తగ్గించడంలో ఆకు కూరగాయలు కీలకపాత్ర పోషిస్తాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉండటంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇది చర్మానికి మృదుత్వాన్ని, యవ్వనాన్ని అందిస్తుంది. కాబట్టి రోజూ ఆకుకూరలను ఆహారంలో భాగం చేసుకోవడం మేలుగా ఉంటుంది.అవిసె గింజలు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రొమ్ము క్యాన్సర్, డయాబెటీస్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రోజూ కొద్దిగా అవిసె గింజలను తీసుకోవడం వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో ఉపయుక్తం.అవకాడోను "సూపర్ ఫుడ్" అని పిలుస్తారు, ఇది ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు శక్తివంతమైన పోషకా



లను అందిస్తుంది. దీనిలోని విటమిన్ సి, ఇ విటమిన్ చర్మానికి సహజ తేజాన్ని అందిస్తాయి. గుండె జబ్బుల నుంచి రక్షణతో పాటు పాచిపోకుండా చర్మాన్ని కాపాడతాయి. ఇది శరీరానికి తగిన శక్తిని అందిస్తుంది. అందువల్ల, రోజువారీ ఆహారంలో ఆకుపచ్చ కూరగాయలు, అవిసె గింజలు, అవకాడో వంటి పదార్థాలను చేర్చుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ చిన్న మార్పులతోనే మనం వృద్ధాప్యాన్ని నిలిపి, శరీరాన్ని తేలికగా, ఆరోగ్యంగా ఉంచుకోగలము. ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించడం మనకే కాదు, మన కుటుంబానికి కూడా ఆదర్శంగా నిలుస్తుంది.

# పచ్చిగా తింటే..

కూరగాయల్లో ఎన్నోరకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. అనేక వ్యాధులను దూరం చేస్తాయి. అయితే, కూరగాయలను ఉడికిస్తే.. వాటిలో పోషకాలు తగ్గుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పచ్చిగానే తీసుకుంటే పోషకాలు పూర్తిస్థాయిలో శరీరానికి అందుతాయని అంటున్నారు. అయితే, ఇలా అన్నిరకాల పదార్థాలను పచ్చిగా తీసుకోవడం కూడా ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు.క్యారెట్ మాదిరిగా ముల్లంగిని పచ్చిగా తినకూడదు. ఇందులోని గాయిట్రోజెన్స్ అనే పదార్థం.. థైరాయిడ్ పనితీరుపై ప్రభావం చూపుతుంది. దీనిని నేరుగా తీసుకుంటే.. గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. పాలకూరలో ఆగ్జలేట్ ఎక్కువ. ఇది కిడ్నీలో రాళ్లను ఏర్పరుస్తుంది. అతిగా తీసుకుంటే.. మలబద్ధకం ఇబ్బంది పెడుతుంది. కొన్ని కోడిగుడ్లలో సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా పెరుగుతుంది. వీటిని నేరుగా తీసుకోవడం వల్ల ఆహారం విషపూరితమయ్యే ప్రమాదం ఉంటుంది. ఫలితంగా.. కడుపునొప్పి, వాంతులతోపాటు జ్వరం లాంటి లక్షణాలు కనిపించవచ్చు. కాబట్టి, కోడిగుడ్లను సరైన ఉష్ణోగ్రత వద్ద ఉడికించి తినడమే మంచిది. కొన్నిసార్లు హాఫ్ బాయిల్డ్ కూడా అనారోగ్యాన్ని కలిగించవచ్చు. బీన్స్‌ను పచ్చిగా తీసుకుంటే.. కడుపులో హైడ్రోజెనిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. ఫలితంగా.. వికారం, వాంతులు, విరేచనాలు



ఇబ్బంది పెడతాయి. ఆలుగడ్డల్లో సొలానిన్ అనే టాక్సిన్ ఉంటుంది. ఇది నరాల సమస్యలు, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలను కలగజేస్తుంది. కాబట్టి, ఆలుగడ్డలను ఉడికించి తినడమే బెటర్! పచ్చిగా తినే అవకాశం ఉన్న కూరగాయలను కూడా ఎక్కువ మొత్తంలో తీసుకోవడం మంచిదికాదు. పరిమితికి మించి తీసుకుంటే.. కడుపు ఇన్ఫెక్షన్లు, అజీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఉడికించిన కూరగాయలతో పోలిస్తే.. పచ్చివి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. వీటిలోని పోషకాలను శరీరం నెమ్మదిగా గ్రహిస్తుంది. దాంతో జీర్ణక్రియ వేగం తగ్గుతుంది. కొన్నిరకాల కూరగాయల్లో యాంటి న్యూట్రియంట్ గుణాలు ఉంటాయి. అవి ఆహారంలో పోషకాల శోషణను పూర్తిగా నిరోధిస్తాయి. అలాంటి కూరగాయలను ఉడికించి తీసుకోవడమే మంచిది.

# చల్లా ప్రభాకరరావు ను పరామర్శించిన ముద్రగడ పద్మనాభం

**ఆలమూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 08,** మాతృ వియోగంతో బాధపడుతున్న కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రముఖుడు ఆలమూరు గ్రామానికి చెందిన చల్లా ప్రభాకరరావు ను మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం బుధవారం పరామర్శించారు. చల్లా ప్రభాకరరావు మాతృమూర్తి శ్రీమతి చల్లా మునీశ్వరమ్మ డిసెంబర్ 26న స్వర్గస్తులయ్యారు. ఆమె ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సుదీర్ఘకాలం పని చేసారు.సోషల్ వర్కర్. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ప్రభాకరరావు కుటుంబంతో గత మూడు తరాలుగా తమ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నారనీ, తమ బంధువుల నీ ఆయన అన్నారు. ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు,ఐక్యకాపునాడు ఉపాధ్యక్షులు,సీనియర్ న్యాయవాది జొన్నపల్లి సత్యనారాయణ, చల్లా సత్యనారాయణ( నానాజీ) చల్లా భూషణం ( బుజ్జి), కొత్తపేట న్యాయవాది, ప్రముఖ వ్యాపారవేత్త కొవ్వుల వీర వెంకట సత్యనారాయణ (సూరిబాబు), శ్రీపతి వీర్రాజు,పురుషోత్తం వీర్రాజు,లంకే వెంకటరెడ్డి, ఆలమూరు మాజీ జడ్ పిటిటిసి ఆర్ శేషగిరిరావు, మాజీ ఉప సర్పంచ్ చల్లా సత్యనారాయణ, చల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం లో పర్యటించిన మేయర్ విజయలక్ష్మి

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 08,** జీహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బుధవారం ఉదయం కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటించారు. మూసాపేట లో స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బాలానగర్ లో జరుగుతున్న నాలా పనులను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అల్లాపూర్ లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశం ఇచ్చారు. క్యూబా మజీద్ వద్ద మురికి నీటి కాలువ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# ఆలయ హుండీలో చోరీ

**గురజాల యదార్థవాది ప్రతినిధి, జనవరి 08,:** పల్నాడు జిల్లా గురజాల మండలంలోని దైద బిలంలో ఉన్న శ్రీగంగా పార్వతి సమేత అమరలింగేశ్వరస్వామి హుండీని ఓ వ్యక్తి ధ్వంసం చేసి రూ.10 వేలు అపహరించాడు. ఆలయంలో దొంగతనం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఉదయం వాచ్మెన్ బిలం తలుపులు తెరిచి చూడగా హుండీ ధ్వంసమైనట్లు గుర్తించి ఈవో పూర్ణ చంద్రరావుకు సమాచారం అందించారు. ఈమేరకు ఈవో పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఆలయానికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడ్ని గుర్తించారు. జరిగిన ఘటనపై ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రసిద్ధ శైవక్షేత్రం దైద అమరలింగేశ్వర స్వామి వారి వారి బిలంలో కొంతమంది దుండగులు చోరీ చేశారని , ఈ చోరీలో సుమారు పదివేల రూపాయలు నగదు దుండగులు అపహరించారని వారు తెలిపారు. జరిగిన ఘటనపై గురజాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా , గురజాల పోలీసులు కేసు నమోదు చేసారు.

పాలనలో తాగునీటి కోసం ప్రజలు తంటాలు పడుతున్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచి పార్టీ ఫిరాయింపులు, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడంలో ప్రభుత్వం బిజీగా దీంతో పాలనా పడకేయడంతో జనం ఇబ్బంది పడుతున్నారు. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల దూరం ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం రామాపురం గ్రామంలోని ఏడో వార్డులో ప్రజలు అవస్థలు పడుతున్నారు. నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో చాలా దూరం నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీళ్ల సమస్య తీర్చాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై వివరించారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారం భక్తుల కోసం తెరిచి ఉంటుంది.జనవరి 10న కైంకర్యాల తర్వాత, ప్రోటోకాల్ దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. తరువాత 8 గంటలకు సర్వ దర్శనం ప్రారంభం అవుతుంది.వైకుంఠ ఏకాదశి రోజున(జనవరి 10) ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి బంగారు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాహన మండవంలో మలయప్ప స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలో 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయనున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో భక్తులకు 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఈ కింద కేంద్రాలు ఏర్పాటు చేశారు. 1. ఇందిరా మైదాన్. 2. రామచంద్ర పుష్కరిణి.3. శ్రీనివాసం కాంప్లెక్స్.4. విష్ణు నివాసం కాంప్లెక్స్.5. భూదేవి కాంప్లెక్స్.6. రామానాయుడు ఉన్నత పాఠశాల, బైరాగిపట్టెడ.7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,



ఓఖీ పల్లి.8. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని జీవకోన 9. తిరుమల వాసుల కోసం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్ జనవరి 13-19 వరకు శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో మాత్రమే అదే రోజు దర్శనానికి రోజువారీ ప్రాతిపదికన టోకెన్లు జారీ చేస్తారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం కోసం ఇప్పటికే 1.40 లక్షల ఎస్ఈడీ టిక్కెట్లు, 19,500 శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి. పది రోజుల పాటు ఈ దర్శనాలు రద్దు: ప్రోటోకాల్ వీఐపీలు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనం, సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, శిశువులు ఉన్న తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు వంటి ఇతర ప్రత్యేక దర్శనాలు ఈ పది రోజులలో రద్దు చేశారు. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి అందుబాటులో ఉన్నందున, దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే వారి టోకెన్లపై పేర్కొన్న తేదీ, సమయంలో క్యూ లోకి అనుమతిస్తారు. జనవరి 9న తిరుపతిలో ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తారు.జనవరి 19 వరకు శ్రీవారి మెట్టు కౌంటర్లు మూసి ఉంటాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ పది రోజుల్లో సిఫారసు లేఖలు స్వీకరించరన్నారు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసినట్లు పేర్కొన్నా రు. సాధారణ భక్తులకు సీఆర్వోలో వసతి కేటాయిస్తారని తెలిపారు. 12 వేల వాహనాలకు పార్కింగ్: జనవరి 8 నుంచి 11 వరకు 4 రోజుల పాటు తిరుమలలో ఎంబీసీ, ఏఆర్పీ, టీబీసీ, కాటేజ్ డోనర్ స్కీమ్ కేటాయింపు కౌంటర్ల మూసివేయనున్నారు. తిరుమలలో దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయను న్నారు. ఎంబీసీ, ఔటర్ రింగ్ రోడ్, ఖీఃఉఊ ఏరియా, పరకామణి భవన్ సమీపంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం టికెట్లపై ఎంట్రీ పాయింట్, దిగే పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలను ముద్రించారు. వైకుంఠ ద్వార దర్శనాల భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యాత్రికుల భద్రత కోసం తిరుపతిలో 1200 మంది, తిరుమలలో 1800 మంది పోలీసులతో కలిపి దాదాపు 3000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. తిరుపతి, తిరుమలలోని అన్ని సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల వద్ద టీటీడీ సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి నిర్ణీత తేదీ, సమయాన్ని అనుసరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని అభ్యర్థించారు.

## ప్రధాని మోడీ పర్యటన వేళ.. కేటరింగ్‌లు బిజీ..ఒక్కో ప్యాకెట్ రూ.110



విశాఖ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: విశాఖలో ప్రధాని మోడీ రోడ్డు షో, బహిరంగ సభ వేళ.. ఫుడ్ సప్లయర్స్ బిజీ అయ్యారు. ప్రధానమంత్రి సభ కోసం వచ్చే ప్రజల కోసం ఆహారం ఏర్పాట్ల కోసం సివిల్ సప్లయిస్ అధికారులు పలు కేటరింగ్‌లకు బాధ్యతలను అప్పగించారు. రెండు లక్షల మందికి పైగా భోజనాలు, స్నాక్స్ తయారవుతున్నాయి. ఒక్కొక్క ప్యాకెట్ రూ.110 చొప్పున తయారీ కోసం పలువురికి క్యాటరింగ్‌ను అప్పగించారు. పెదగదిలి (తోటగరువు) వద్ద ఉన్న యెర్ని దుర్గామాంబ కల్యాణ మండపంలో ఓం సాయిరామ్ కేటరింగ్, పవన్ కేటరింగ్‌లకు బాధ్యతలు అప్పగించారు. రామాటాకీస్ వద్ద ఉన్న బి.ఆర్.అంబేద్కర్ భవన్‌లో అమృతం కేటరింగ్, క్విక్ సప్లయిర్స్‌కు, అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో కృష్ణారెడ్డి కేటరింగ్‌కు, ఫెర్రీ రోడ్డు (వన్ టౌన్) పొట్టి శ్రీరాములు కల్యాణ మండపంలో మణికంఠ ఈవెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, సుధీర్ హాస్పిటాలిటీ అండ్ ఫెసిలిటేషన్లకు మధ్యాహ్నం పులిహోరా, మజ్జిగ ప్యాకెట్, వాటర్ బాటిల్, రాత్రికి బిర్యానీ, వాటర్, మజ్జిగ ప్యాకెట్, బిస్కెట్ ప్యాకెట్ అందించే బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఆ విధంగా ఫుడ్ సప్లయర్స్ బిజీ అయ్యారు.

## కేరళ ఉత్సవాల్లో అపశృతి

### ఏనుగు బీభత్సం... 17 మందికి గాయాలు

తిరువనంతపురం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: కేరళ రాష్ట్రంలో నిర్వహించిన ఉత్సవాల్లో అపశృతి చోటు చేసుకుంది. ఉత్సవాల కోసం తీసుకొచ్చిన ఏనుగుల్లో ఒకటి జనాలపైకి దూసుకెళ్లి బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. బుధవారం తెల్లవారుజామున 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మలప్పురంలోని బీపీ అంగడి వద్ద మంగళవారం రాత్రి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏనుగులను తీసుకొచ్చారు. ఉత్సవాలు జరుగుతుండగా.. ఉన్నట్టుండి ఓ ఏనుగు బీభత్సం సృష్టించింది. పెద్ద పెద్దగా శబ్దాలు చేస్తూ.. జనాల్లోకి దూసుకెళ్లింది. ఓ వ్యక్తిని తొండంతో ఎత్తి పక్కకు పడేసింది. ఈ ఘటనలో సదరు వ్యక్తి తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. ప్రస్తుతం అతడికి కొట్టకల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఏనుగు ఒక్కసారిగా బీభత్సం సృష్టించడంతో జాతరకు వచ్చిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ దుర్ఘటనలో సుమారు 17 మందికిపైగా గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని ఏనుగును బంధించారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

### ముఖ్యమైన సవాళ్లలో జనాభా తగ్గుదల ఒకటి : ఎలాన్ మస్క్

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: ప్రపంచ వ్యాప్తంగా జనాభా తగ్గుదలపై అపరకుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన సవాళ్లలో ఇది ఒకటిగా పేర్కొన్నారు. జనాభా క్షీణతకు సంబంధించిన ఓ గ్రాఫ్‌ను టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ ఎక్స్‌లో పోస్టు చేసింది. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్, చైనా సహా నైజీరియా, అమెరికా, ఇండోనేషియా, పాకిస్థాన్ వంటి కీలక దేశాల్లో 2018 నుంచి 2100 మధ్య జనాభాలో ఎలాంటి మార్పులు ఉండనున్నాయనే దాన్ని ఈ గ్రాఫ్‌లో చూపించారు. ముఖ్యంగా భారత్, చైనా దేశాల్లో 2100 నాటికి జనాభా క్షీణత తీవ్రంగా ఉంటుందని ఆ గ్రాఫ్‌లో అంచనా వేశారు. ఈ గ్రాఫ్‌ను పోస్టు చేసిన టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ.. 'జనాభా తగ్గుదల మానవాళికి అత్యంత ముప్పు' అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను రీపోస్ట్ చేసిన మస్క్.. 'అవును' అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# రెరా నిబంధనల్ని సరళతరం

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 8: ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందేలా రెరా నిబంధనల్ని సరళతరం చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. విజయవాడలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా చైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు.భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యమని మంత్రి వివరించారు.కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ,చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకు వెళుతున్నామన్నారు.రెరాలో ఇప్పటివరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు రావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు.ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్టు వివరించారు.పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించామని రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామన్నారు. రెరా అనుమతులు ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్ లైన్ లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లుతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని...అందుకు అనుగుణంగా భవన,లేఅవుట్ల అనుమతులను సరళతరం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు. బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.తణుకు,తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్లపాటు అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసినట్టు చెప్పారు. తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాల్టీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారుతణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ పూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ బాండ్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలో 184, తిరుపతిలో 153, కర్నూలు లో 93, గుంటూరులో 120, కాకినాడలో 91, రాజమండ్రిలో 50,కడపలో 46,విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్ లలో మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయన్నారు.మొత్తంగా 822 టీడీఆర్ లకు సంబంధించి ఈనెలాఖరుకల్లా జారీ ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు.రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలా వరకూ ఉన్నాయని, ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చిందన్నారు. అలాంటి అనుమతులు లేని లే అవుట్ల లో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడతారన్నారు.మరోవైపు భవన,లేఅవుట్ల క్రమబద్ధీకరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# హరి దాసులు

మేష రాశి నుండి మీన రాశి వరకు మొత్తం రాశులు పన్నెండు. సూర్యుడు తొమ్మిదో రాశి అయిన ధనస్సు రాశిలోకి ప్రవేశించుటను ధనస్సు సంక్రమణం లేదా ధనస్సు సంక్రాంతి అంటారు. దీనినే హిందువులు వాడుక భాషలో ' నెల పట్టుట ' అనియూ ' ధనుర్మాసం ' అనియూ పేర్కొంటున్నా రు. ఈ ధనుర్మాసం డిసెంబర్ నెలలో ఒక రోజు అటూ ఇటుగా15న కానీ 16న కానీప్రారంభం అవుతుంది. ధనుర్మాసం అన్ని రోజులు వైష్ణవ ఆలయాలలో ప్రాతః కాలం నుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ధనుర్మాసం లో పూర్ణిమకు ముందు వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశి గా జరుపుతారు.ఆరుద్ర నక్షత్రం రోజున శివాలయాలలో ముక్కోటి ఏకాదశిని నిర్వహిస్తారు. ఈ ధనుర్మాస తరుణంలోనే మహిళలు పెద్ద పెద్ద ముగ్గులు వేయుటకు, ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు పెట్టుటకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అలాగేధనుర్మాసం ప్రారంభం అవగానే హరి దాసులు వారి వృత్తి అనుసరించి రోజూ ఉదయ కాలము నందు ప్రతి ఇంటి ముందు హరి కీర్తనలు పాడుకుంటూ కాలి నడకన తమ ఆచారాన్ని కొనసాగిస్తారు. వారి తల మీద వున్న లోహ పాత్ర యందు బియ్యం సమర్పించు వారికి, వారికి అనుకూలంగా హరి దాసులు సౌకర్య పద్ధతిలో మోకాళ్ళ మీద కూర్చోవటం జరుగుతుంది. ఇంటి యజమానులు బియ్యం, కూరలు సమర్పించిన వెంటనే హరి దాసులు ' కృష్ణార్పణం, శ్రీమద్రమా రమణ గోవిందో హరి ' అంటూ పైకి లేచి మరో గృహం ముందుకు కొనసాగుతారు. దాదాపుగా అన్ని గృహముల వారు వీరికి బియ్యం సమర్పిస్తారు. పని వత్తిడి వలన కానీ, ఇబ్బంది వలన కానీ ఎవరో ఒకరు ఇద్దరు బీ హరి దాసులు వచ్చిన సమయాన బియ్యం సమర్పించుటకు ఇంటి బయటకు రాక పోయినా ఆ ఇంటి ముందు హరి కీర్తనలతో కొద్ది సమయం వుండి చింతించక మరో గృహం వైపు అడుగులు వేస్తారు. బియ్యం సమర్పించే వారు భిక్ష వేస్తున్నాము అనే భావన కలగకుండా, సమర్పించేటప్పుడు వాళ్ళు కూడా వారి ఇష్ట దైవానికి సమర్పిస్తున్నట్లుగా సంకల్పిస్తారు. కొంత మంది గృహ యజమానులు యధా శక్తిగా పాత్ర యందు నగదును కూడా సమర్పిస్తారు. హరి దాసులు వారి పాత్ర నిండినట్లు అయితే ఎవరో ఒక ఇంటిలో ఆ ధాన్యాన్ని, కూరగాయలను భద్ర పరిచి వారి సంచారాన్ని పునః ప్రారంభిస్తారు. మిట్ట మధ్యాహ్నం కానివ్వకుండా షుమారుగా ఉదయం గం.11 ల. లోపు హరి దాసులు వారి సంచారాన్ని ముగిస్తారు. ఇలా ధనుర్మాసం అన్ని రోజులు హరి దాసులు ఈ ప్రకారం వృత్తి పరంగానే కాకుండా, సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబింబించే విధంగా వారి వారి ప్రదేశాలను బట్టి సంచారం చేస్తారు. నెల రోజుల్లో వచ్చిన ద్రవ్యం కొన్ని రోజుల పాటు వారికి భుక్తంగావినియోగపడేది.చదువులు, ఉద్యోగ అవకాశాల కారణంగా ప్రస్తుతం ఈ హరి దాసులు దాదాపుగా వారు ఈ వృత్తికి స్వస్తి చెప్పి ఉపాధి, ఉద్యోగ రంగాలలో స్థిర పడుతున్నారు. ఒక వేళ ఎక్కడైనా ఈ హరి దాసుల సంచార ఉనికి వుంది అంటే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు అని చెప్పాల్సిందే. అదియునూ కొంత మంది కాలి నడకన, కొంత మంది కాలానుగుణంగా ద్విచక్ర వాహనంపై సంచారం చేయటం కనిపిస్తూ వుంటున్నది. ప్రభుత్వం నుంచి కూడా వీరికి అన్ని విధాలా తగినంత ఆదరణ, సదుపాయం లభిస్తున్నది. దక్షిణాయనం చివరి రోజు అనగా భోగి పండుగ నాడు వైష్ణవ ఆలయాలలో గోదాదేవి కి కళ్యాణ వేడుకను



ఘనంగా నిర్వహిస్తారు. పదవ రాశి అయిన మకర రాశిలోకి సూర్యుడు ప్రవేశించగనే ఉత్తరాయణం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణం ప్రారంభం రోజుననే మకర సంక్రాంతి పండుగనూ, మరుసటి రోజు కనుమ పండుగను జరుపుతారు.

# ఆ సన్నివేశాలను తొలగించండి



కోర్టును ఆశ్రయించిన రమ్య

అభిమన్యు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ రమ్య. ఈ మాజీ మైసూరు ఎంపీ తాజాగా కోర్టును ఆశ్రయించింది. 2023లో రిలీజైన కన్నడ కామెడీ డ్రామా. రమ్య కామియో రోల్‌లో మెరిసింది. అయితే తన అనుమతి లేకుండా ఈ సినిమాలో ఉపయోగించిన సీన్లను తొలగించాలని నిర్మాతలను కోరుతూ బెంగళూరులోని కమర్షియల్ కోర్టు కాంప్లెక్స్‌ను ఆశ్రయించింది. ట్రైలర్‌తోపాటు సినిమాలోని ఫుటేజీలో కొన్ని సన్నివేశాలను తన ప్రమేయం లేకుండా వాడారని రమ్య ఫిర్యాదులో పేర్కొన్నది. నిర్మాతలు అనుమతి లేకుండా వాడిన తన వీడియోలను తొలగించడమే కాకుండా.. తనకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఈ విషయమై నిర్మాతలకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన తన సీన్లు తొలగించడం, ఎలాంటి యాక్షన్ తీసుకోవడం కానీ చేయలేదని రమ్య ఆరోపించింది. సినిమాలోని తన సన్నివేశాలను తొలగిస్తే కేసును వెనక్కి తీసుకుంటానని కూడా రమ్య చెప్పినట్టు ఇండస్ట్రీ సర్కిల్ టాక్. మరి రమ్య వ్యవహారంపై నిర్మాతలు ఎలా స్పందిస్తారనేది తెలియాల్సి ఉంది.

# ప్రియాంకాగాంధీని ఆహ్వానించిన కంగనా రనౌత్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. దివంగత భారత ప్రధాని ఇందిరాగాంధీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో ఇందిరాగాంధీగా కంగనా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం గతేడాది ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. అయితే రీసెంట్‌గా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను కూడా పంచుకుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా 10 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కంగనా. ఈ క్రమంలోనే 'ఎమర్జెన్సీ' సినిమాను చూడాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని ఆహ్వానించినట్లు కంగనా తెలిపింది. పార్లమెంటులో ప్రియాంక గాంధీని కలిశాను. ఆమెని కలిసిన అనంతరం నేను చెప్పిన మొదటి మాట.. ఆప్కో ఎమర్జెన్సీ దేఖ్నీ చాహియే (మీరు ఎమర్జెన్సీ సినిమాని చూడాలి). మీకు ఇది బాగా నచ్చుతుంది అంటూ ప్రియాంకాకు చెప్పాను. అయితే ఈ విషయంలో ప్రియాంక కూడా సున్నింతంగా స్పందిస్తూ.. అవును కావచ్చు అంటూ తెలిపినట్లు కంగనా చెప్పుకోచ్చింది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ప్రియాంకకు నాన్నమ్మ అవుతుందన్న విషయం తెలిసిందే. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో 1975 నుంచి 1977 వరకు 21 నెలల పాటు 'ఎమర్జెన్సీ' విధించిన విషయం తెలిసిందే. ఈ సమయంలో భారత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోన్నారు. మీడియా ఎలా అణచివేయబడింది. వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాను జీ స్టూడియోస్, మణికర్ణిక ఫిలిమ్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. ఈ చిత్రంలో అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి, మిలింద్ సోమన్, శ్రేయాస్ తల్పాడే తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# గేమ్‌ఛేంజర్, డాకు మహారాజ్‌కు ఏపీ హైకోర్టు బిగ్‌షాక్





ఈ ఏడాది సంక్రాంతికి టాలీవుడ్ నుంచి పెద్ద సినిమాలు రాబోతున్న విషయం తెలిసిందే. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన చిత్రం గేమ్ ఛేంజర్, నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్.. విక్టరీ వెంకటేశ్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రాలు పండుగ బరిలో నిలిచాయి. ఇందులో గేమ్ ఛేంజర్ మూవీ ఈనెల 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఈనెల 12న డాకు మహారాజ్ విడుదల కానుంది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం వస్తుంది. ఈ సినిమాల విడుదల సందర్భంగా టికెట్ల ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం అనుమతులు సైతం మంజూరు చేసింది. అయితే ఈ టికెట్ల పెంపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు అయిన విషయం తెలిసిందే. టికెట్ల ధరలను పెంచడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఇందులో గేమ్ ఛేంజర్, డాకు మహరాజ్ సినిమాలకు సంబంధించిన మూవీటీమ్‌లను ప్రతివాదులుగా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల పెంపు జరిగిందని ప్రభుత్వ ఉత్తర్వులు రద్దు చేయాలని పిల్‌లో కోరారు. అయితే ఈ పిటిషన్‌ని నేడు విచారించిన హైకోర్టు టికెట్ల రేట్లపై సంచలన తీర్పును వెల్లడించింది. ఈ రెండు సినిమాల టికెట్ రేట్లను 14 రోజులు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతినివ్వగా.. ఈ అనుమతిని 10 రోజులకు కుదించింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం విడుదలైన 10 రోజుల వరకు పెంచిన రేట్లు అందుబాటులో ఉండనున్నాయి.




# నేను ఎవరినీ ఉద్దేశించి అలా వ్యాఖ్యలు చేయలేదు



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇటీవల అల్లు అర్జున్ నటించిన పుష్ప సినిమాపై సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఓ సినిమా ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా ఆయన మాట్లాడుతూ.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. ప్రస్తుతం హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే నటకిరీటి చేసిన వ్యాఖ్యలు ముదరడంతో తర్వాత క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. దీంతో ఈ వివాదం సద్దుమణిగింది. ఇదిలావుంటే.. ఈ విషయంపై మరోసారి స్పందించాడు రాజేంద్రప్రసాద్. ఈ విషయంపై నేను ఇటీవల అల్లు అర్జున్‌ని కలిశాను. అయితే బన్నీ మాట్లాడుతూ.. మీరు ఆ మాటలు అనలేదని నాకు తెలుసు అన్నాడు. పిచ్చోడా నేనే అన్నాను అని చెప్పాను. దానికి బన్నీ మీరు అన్నది తెలుసు. కానీ మీరు వేరే ఉద్దేశ్యంతో అనలేదు అని తెలిపాడు. సరిగ్గా చెప్పావు. నా ఉద్దేశ్యం అది కాదు. ఇప్పుడు సోషల్ మీడియా ఎలా తయారయ్యింది అంటే.. నేను నాకు తెలిసిన ఒక మీడియా మిత్రుడిని అడిగాను. నేను మాట్లాడింది ఒకటి అయితే నువ్వు టైటిల్ వేరే ఎందుకు పెట్టావు అని నిలదీయగా.. వాడు అలా థంబ్‌నెల్స్ లేకపోతే ఎవరు చూడట్లేదని తెలిపాడు. దీంతో నేను షాక్ అయ్యాను. ఇలా చేయడం వలన తెలికుండానే నెగిటివ్‌గా పోతున్నాయి. అంటూ రాజేంద్ర ప్రసాద్ చెప్పుకోచ్చాడు.

# విలన్‌గా మారిన స్టార్ హీరో



ప్రస్తుతం అన్ని ఇండస్ట్రీలలోను సీనియర్ స్టార్ హీరోలు విలన్ల అవతారమెత్తుతున్నారు. కొందరు లీడ్ రోల్ ఆఫర్స్ రాకపోవడంతో, మరికొందరు నటనలో వైవిధ్యతను చూపించేందుకు విలన్లుగా అవతారమెత్తి ఇండస్ట్రీలో ఎక్కువ కాలం ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా దక్షిణాదికి చెందిన ఓ స్టార్ హీరో ఇప్పుడు విలన్ అవతారమెత్తాడు. ఇంతకీ ఆ హీరో ఎవరంటే. జాతీయ అవార్డు విజేత, దర్శకురాలు సుధా కొంగర ప్రస్తుతం తమిళ్ యాక్టర్ శివ కార్తికేయన్ 25వ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం విలన్ గా స్టార్ యాక్టర్ 'జయం రవిని' పరిశీలించారు. దీనికి ఆయన ఓకే కూడా చెప్పేశాడు. ఇదంతా ఎలా జరిగింది అనే అనుభవాన్ని హీరో శివ కార్తికేయన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆయన మాట్లాడుతూ "ఇందులో అత్యంత ఆసక్తికరమైన విషయం జయం రవి సర్ విలన్ పాత్ర చేయడం. ఇది చాలా బలమైన పాత్ర. ఆయన 'యస్... ఈ సినిమా చేస్తున్నాను' అని చెప్పినప్పుడు నాకు ఎంతగానో సంతోషంగా అనిపించింది. ఎందుకంటే, నేను కాలేజీలో ఉన్నప్పుడే ఆయన సినిమాలు చూడడం ప్రారంభించాను. నా కాలేజ్ డేస్ సమయంలో ఆయన సినిమా రంగంలోకి ప్రవేశించారు. చిత్ర పరిశ్రమలో ఆయన నాకు సీనియర్. ఆయన సినిమాలను ఎంతో ఆస్వాదించాను. ఇప్పుడు ఆయనతో కలిసి నటించడం, ఒకరిపై ఒకరు పోరాడే సన్నివేశాల్లో నటించడం చాలా ఉత్సాహంగా ఉంది. ఇక సుధా మేడమ్ చాలా శ్రద్ధగా ప్రణాళికలు సిద్ధం చేస్తారు. అందుకే ఏ ప్రశ్నలు అడగాల్సిన అవసరం ఉండదు. ఆమె ఎప్పుడూ ఎనర్జీతో ఉంటారు" అన్నారు సినిమా థియేటర్లు "మేం ఈ సినిమాకి షూటింగ్ ప్రారంభించాం. రెండు రోజుల క్రితం ప్రోమో షూట్ జరిగింది. ఇంకా షూటింగ్ కొనసాగుతోంది. ఇది పెద్ద స్థాయిలో తెరకెక్కుతున్న పీరియడ్ డ్రామా. ఇది మరింత భారీ స్థాయిలో ఉంటుంది. ఈ సినిమాలో శ్రీలీల, అథర్వా నటిస్తున్నారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందిస్తున్నారు. రవి కె. చంద్రన్ గారు సినిమాటోగ్రాఫీ చేస్తున్నారు. మరోవైపు ఏఆర్ మురుగదాస్‌తో చేస్తున్న నా సినిమా 90 శాతం పూర్తయ్యింది. మిగిలిన 10 శాతం, సల్మాన్ ఖాన్ తో తీస్తున్న సినిమా షూటింగ్ ముగించుకుని మురుగదాస్ గారు తిరిగి వచ్చిన తర్వాత పూర్తి చేస్తాం" అని చెప్పుకొచ్చారు.

# రజినీ కూలీ సినిమా వాయిదా కారణం ఏంటో తెలుసా..?



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం కూలీ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తలైవా నెక్ట్స్ షూటింగ్ షెడ్యూల్ కోసం థాయ్‌లాండ్‌కు కూడా పయనమయ్యాడు. కూలీ 70 శాతం షూటింగ్ పూర్తయిందని.. నెక్ట్స్ షెడ్యూల్ జనవరి 13 నుంచి జనవరి 28 వరకు కొనసాగుతుందని కూడా చెప్పాడు. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే కూలీ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ మూవీని ఆగస్టు 14న విడుదల చేస్తున్నారంటూ ఓ అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇదే నిజమైతే ఇంతకీ కారణమై ఉంటుందనేది తెలియాల్సి ఉంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా స్పష్టత ఇస్తారేమో చూడాలి. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ వార్ 2 కూడా ఇదే రోజు విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. లోకేశ్ కనగరాజ్ టీం ఇటీవల రాజస్థాన్‌లోని జైపూర్ షూట్ షెడ్యూల్‌లో భాగంగా సంబార్ లేక్ ప్రాంతంలో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా వెూనికా జాన్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించారిన తెలిసిందే. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.